నేటి కందం- నేటికి అందం

కమ్మిన తెరలు తొలంగగ
నమ్మకములు తిరిగి నిలువ నలుగురు మెచ్చన్
ముమ్మరమగు చర్చలతో
సమ్మెను విరమించినారు స్వాస్థ్యపు వీరుల్ !!

(ఆంధ్రప్రదేశ్ లో చర్చలు ఫలించి నెట్ వర్క్ ఆసుపత్రులు సమ్మెను విరమించాయి.ప్రజలకు ఇబ్బంది తొలగింది.)

-రాధశ్రీ
సెల్:9494481210

నేటి నిజం

తెలుగు దినపత్రిక

కృత్రిమ మేధస్సు లోకం
కుదుపు జరుగుచున్నది
సృజనాత్మక విధ్వంసం
సృష్టి పెరుగుచున్నది.
పాతవిడిచి కొత్తవైపు
పయనించక తప్పదు
మడిగట్టుకు అడ్డుకుంటే
మనిషి ప్రగతి ఒప్పదు

-వేల్పుల నారాయణ
9440433475

website:www.netinijam.com ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 E-mail:netinijam93@gmail.com

హైదరాబాద్ ఆదివారం 2-11-2025 NETI NIZAM Telugu Daily, RNI No.52865/93 ▪ Postal No.HQ/SD/258/2024-2026. Posting at BPC-IV, Patrika channel, Nampally, Hyderabad-500 001. సంపుటి :32 సంచిక:67 పేజీలు:6 వెల: రూ.1/-

కాశీబుగ్గ వేంకటేశ్వరస్వామి ఆలయంలో విషాదం..

తొమ్మిది మంది మహిళలు ఒక బాలుడు మృతి ..

శ్రీకాకుళం, నవంబర్ 1: శ్రీకాకుళం జిల్లాలోని కాశీబుగ్గ వెంకటేశ్వర ఆలయంలో కార్తీక శుద్ధ ఏకాదశి సందర్భంగా శనివారం నాడు అక్కడ కొత్తగా నిర్మించిన వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆలయానికి భారీ ఎత్తున భక్తులు తరలి రావడంతో జరిగిన తోపులాట లో పది మంది మరణించారు . మృతుల లో 9 మంది మహిళలు కాగా 9 సంవత్సరాల బాలుడు ఉన్నట్లు అధికారులు తెలుపుతున్నారు.

కాశిబుగ్గ ప్రాంతంలో దాదాపు 12 ఎకరాల విస్తీర్ణంలో ఈ ఆలయాన్ని నాలుగు సంవత్సరాల క్రితం హరిముకుంద్ పండా అనే భక్తుడు నిర్మాణం ప్రారంభించాడు. ఈ సంవత్సరం మే నెలలో దీని నిర్మాణం పూర్తయి ప్రతిష్టా కార్యక్రమాలు జరుపుకున్నారు. అప్పటి నుంచి ఈ ఆలయానికి శ్రీకాకుళం జిల్లాలోనే కాకుండా ఇతర ప్రాంతాల్లో కూడా విస్తృతంగా ప్రచారం జరగడంతో ఆలయానికి భక్తుల సంఖ్య రావడం పెరిగింది.

ప్రతి శనివారం కనీసం 2000 మంది వరకు స్వామి వారిని దర్శించుకుంటున్నట్లుగా తెలుస్తోంది. ప్రైవేట్ వ్యక్తుల ఆధీనంలో ఉన్న ఈ ఆలయంలో వెంకటేశ్వర స్వామిని దర్శించుకునేందుకు మొదటి అంతస్తులో మెట్లు ఎక్కి వెళ్లి స్వామివారిని దర్శించుకోవాలి. తిరిగి వచ్చేందుకు వేరే మార్గంలో మెట్లు దిగి రావాల్సి ఉంది. అయితే కార్తీక శుద్ధ ఏకాదశి శనివారం కావడంతో ఎంతో ప్రాశస్త్యం ఉన్న రోజుగా ఈ శనివారం నాడు భక్తులు వెంకటేశ్వర స్వామి ఆలయానికి తరలి వచ్చారు.

సాధారణంగా ఏకాదశి రోజున భక్తులు పెద్ద సంఖ్యలో వైష్ణవాలయాలకు వెళుతుంటారు. వైకుంఠ ఏకాదశి, కార్తీక శుద్ధ ఏకాదశి వంటి పుణ్య తిథులలో అధిక సంఖ్యలో భక్తులు వైష్ణవాలయలకు వెళ్లి దర్శించుకోవడం జరుగుతుంది. అయితే కాశీబుగ్గ వెంకటేశ్వర స్వామి ఆలయం కొత్తగా నిర్మించడం, కార్తీక శుద్ధ ఏకాదశి రోజున ఎంతమంది ఆలయానికి వస్తారన్నది ముందస్తుగా ఆలయ నిర్వాహకులు అంచనా వేయకపోవడంతో దాదాపు 30 వేల మంది ఒకేసారి ఆలయానికి రావడం వల్ల తొక్కిసలాట జరిగింది.

ఉదయం తొమ్మిది గంటల వరకు భక్తులు దాదాపు 20 మెట్లు ఎక్కి స్వామివారిని దర్శించుకొని తిరిగి కిందకు వచ్చే కార్యక్రమం సాఫీ గానే జరిగింది. అయితే స్వామివారి దర్శనం అనంతరం తిరిగి వెళ్లేందుకు ఉద్దేశించిన మెట్లపై నుండి అనేక మంది తోసుకుంటూ రావడంతో ఇరుపక్కల నుంచి భక్తులు బయటకు వెళ్లడానికి అవకాశం లేకపోయింది. ఇదే సమయంలో మెట్ల పక్కన నిర్మించిన రెయిలింగ్ ఊడిపోవడంతో ఒక్కసారిగా మెట్ల పైన ఉన్న భక్తులు కిందనే ఉన్న భక్తులపై పడిపోయారు. దాంతో అనేకమంది ఊపిరాడక అలానే ఉండిపోయారు. సంఘటన జరిగిన ప్రాంతంలోనే ఏడుగురు ప్రాణాలు వదలగా 16 మందిని కాశీబుగ్గ ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్సకు తరలించారు.ఆసుపత్రిలో మరో ఇద్దరు మహి ళలతో పాటు తొమ్మిది సంవత్సరాల బాలుడు కూడా మృతి చెందాడు. దీంతో మొత్తం పదిమంది చనిపోయా రు. ఒక్కసారిగా అనుకోని విధంగా జరిగిన ఈ సంఘటన అక్కడ ఉన్న భక్తులను షాక్ గురిచేసింది. చనిపోయిన వారిని చూసిన బంధువులు, గాయపడినవారి ఆర్తనాదాలతో అక్కడి వాతావరణం ఒక్కసారిగా భయానకంగా మారింది. ఈ సంఘటనతో భయపడిన భక్తులు, అదే విధంగా ఊపిరాడక ఇబ్బంది పడుతున్న వారు చేస్తున్న ఆర్తనాదాలు అరుపులతో ఆ ప్రాంగణం అంతా మృత్యుఘోష వినిపించినట్లయింది. సమాచారం తెలుసుకున్న వెంటనే స్థానిక ఎమ్మెల్యే గౌత శిరీష అక్కడికి చేరుకున్నారు.

కాశీబుగ్గ డి.ఎస్.పి, సీఐ, పోలీసులతోపాటు అనేక మంది అక్కడికి చేరుకొని గాయపడిన వారిని ముందుగా పలాస ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వారిలో ఒకరిద్దరు తీవ్రంగా గాయపడి ఉండడంతో వారిని శ్రీకాకుళం రిమ్స్ కు తరలించారు ఈ సంఘటన శ్రీకాకుళం జిల్లాలో భక్తులను తీవ్రగ్రాబ్బంతికి గురిచేసింది. సమాచారం తెలుసుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వెంటనే స్పందించి జిల్లాలో ఉన్న మంత్రి అచ్చెం నాయుడినిను కాశీబుగ్గ వెళ్లవలసిందిగా ఆదేశించడంతో మంత్రి అచ్చెన్నాయుడు టెక్కలి నియోజక వర్గంలో తన కార్యక్రమాలను రద్దు చేసుకొని కాశీబుగ్గ చేరుకున్నారు. అదే విధంగా జిల్లా ఇన్ ఛార్జ్ మంత్రి విజయనగరం కు చెందిన కొండపల్లి శ్రీనివాస్ కూడా విజయనగరంలో పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని విరమించుకొని కాశీబుగ్గ బయలుదేరారు.

జరిగిన సంఘటనపై సమగ్ర దర్యాప్తు జరపాలని రాష్ట్ర హోం మంత్రి వంగల పూడి అనిత శ్రీకాకుళం ఎస్పీ మహేశ్వర్ రెడ్డికి ఆదేశించారు. ఈ దుర్ఘటన సమాచారం తెలుసుకున్న వెంటనే జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండకర్, జిల్లా ఎస్పీ మహేశ్వర్ రెడ్డి కాశీబుగ్గ చేరుకొని ప్రమాద సంఘటనపై ఆరా తీశారు. ప్రస్తుతం కాశీబుగ్గలో చికిత్స పొందుతున్న వారు స్వల్ప గాయాలతోనే ఉన్నారని, ఎవరికీ ఎటువంటి ప్రాణాపాయం లేదని మంత్రి అచ్చెన్నాయుడు తెలియజేస్తూ ఈ సంఘటనలో మొత్తం తొమ్మిది మంది మహిళలతో సహా పదిమంది చనిపోయినట్లు తెలిపారు. జిల్లాలో ఆలయాలలో ఇంతటి దుర్ఘటన జరగడం జిల్లా చరిత్రలో ఇదే మొదటిసారి కావడంతో జిల్లా వ్యాప్తంగా ప్రజలు తీవ్రంగా విచారం వ్యక్తం చేస్తున్నారు.

కాశీబుగ్గ విషాదంపై ప్రధాని నరేంద్ర మోడీ, ఎపి సిఎం చంద్రబాబు నాయుడు దిగ్భ్రాంతి

న్యూ డిల్లీ /అమరావతి నవంబర్ 1 (ఎక్స్ ప్రెస్ న్యూస్): శ్రీకాకుళం కాశీబుగ్గ వెంకటేశ్వర స్వామి ఆలయంలో జరిగే విషాదంపై ప్రధాని నరేంద్ర మోడీ, ఎపి సిఎం చంద్రబాబు నాయుడుగ్రాబ్బంతి చెందారు. మృతుల కుటుంబాలకు చంద్రబాబు, మోడీ ప్రగాఢ సంతాపం తెలిపారు. మృతులకు రూ.2 లక్షల చొప్పున ఎక్స్ గ్రేషియా ఇస్తామని కేంద్రం ప్రకటించింది. గాయాల పాలైన వారికి రూ.50 వేలు చొప్పున పరిహారం ఇస్తామని మోడీ ప్రభుత్వం వెల్లడించింది. దురదృష్టకర ఘటనలో భక్తుల మరణం అత్యంత విషాదకరమని, తొక్కిసలాట తీవ్రంగా కలచి వేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన 'ఎక్స్' లో చంద్రబాబు ట్వీట్ చేశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని, ఘటనా స్థలికి వెళ్లి సహాయక చర్యలు పర్యవేక్షించాలని చంద్రబాబు అధికారులకు ఆదేశించారు.

తెలంగాణలో పెట్టుబడులు పెట్టడానికి ముందుకు రావాలి: సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్, నవంబర్ 1: తెలంగాణ లో పెట్టుబడులు పెట్టడానికి ముందుకు రావాలని కెనడా ప్రతినిధులని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కోరారు. ఇవాళ(శనివారం) రాష్ట్ర సచివాలయంలో సీఎం రేవంత్‌రెడ్డితో హైకమిషనర్ ఆఫ్ కెనడా టు ఇండియా క్రిస్టోఫర్ కూటర్ బృందం సభ్యులు సమావేశం అయ్యారు. ఈ భేటీలో ఐటీ, ఫార్మా, ఎయిర్‌స్పేస్, డిఫెన్స్, అర్బన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌లో కెనడాతో భాగస్వామ్యాన్ని మరింత ముందుకు తీసుకెళ్లడంపై చర్చించారు సీఎం రేవంత్‌రెడ్డి.

ప్రభుత్వం చేపట్టిన ప్రతిష్టాత్మక ప్రాజెక్టులను కెనడా హైకమిషనర్‌కు వివరించారు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి. తెలంగాణ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని కెనడా హైకమిషనర్‌కి సీఎం విజ్ఞప్తి చేశారు. స్టార్టప్స్, ఎడ్యుకేషన్, అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్స్‌లోనూ పెట్టుబడుల పెట్టడానికి ముందుకు రావాలని సీఎం సూచించారు. ఈ సమావేశంలో కెనడా మినిస్టర్ ఎడ్ జాగర్ , ట్రేడ్ కమిషనర్ విక్రమ్ జైన్, కారెన, తెలంగాణ ప్రభుత్వ స్పెషల్ సీఎస్ జయేష్ రంజన్, విష్ణువర్ధన్ రెడ్డి, అజిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్ రెడ్డితో ఫ్రాన్స్ కాన్సుల్ జనరల్ మార్క్ లామి బృందం భేటీ

అలాగే, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో ఫ్రాన్స్ కాన్సులెట్ జనరల్ మార్క్ లామి బృందం మర్యాదపూర్వకంగా సమావేశం అయ్యారు. ఈ భేటీలో హైదరాబాద్‌లో ఫ్రాన్స్ ఆన్ గోయింగ్ ప్రాజెక్టుల ప్రస్తుత పరిస్థితిపై చర్చించారు. హైదరాబాద్‌లో మరిన్ని పెట్టుబడులు పెట్టాలని ఫ్రాన్స్ బృంద నభ్యులని సీఎం కోరారు. హైదరాబాద్‌లో ఫ్రెంచ్ బ్యూరో కార్యాలయాన్ని మరింత బలోపేతం చేయాలని సీఎం విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో మౌద్ మిక్వా, తెలంగాణ ప్రభుత్వ స్పెషల్ సీఎస్ జయేష్ రంజన్, విష్ణువర్ధన్ రెడ్డి, అజిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన సుదర్శన్ రెడ్డి...

మరోవైపు.. ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుగా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నియమించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఇవాళ(శనివారం) రాష్ట్ర సచివాలయంలో సుదర్శన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు సుదర్శన్ రెడ్డి. అలాగే, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఉమ్మడి నిజామాబాద్ జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ చైర్మన్లు, ఇతర నేతలు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.

హైదరబాద్ లోని జెఎన్ టియులో బీటెక్ విద్యార్థి ఆత్మహత్య

హైదరాబాద్ నవంబర్ 1 (ఎక్స్ ప్రెస్ న్యూస్),: బీటెక్ విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న సంఘటన హైదరబాద్ లోని జెఎన్ టియులో జరిగింది. సూర్యాపేట జిల్లా మోతె మండలం పెద్దరాజు తండాకు చెందిన విద్యార్థి భానోతు రవీందర్ నాయక్ (21) జెఎన్ టియులో బీటెక్ మూడో సంవత్సరం చదువుతున్నాడు. జెఎన్ టియు హాస్టల్ గదిలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. విద్యార్థి రవీందర్ ఆత్మహత్యపై తల్లిదండ్రులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

ఘటన యాజమాన్యమే బాధ్యత వహించాలంటూ మృతుడి బంధువుల ఆందోళన చేపట్టారు. కాలేజీ వద్ద ఉద్రిక్తత నెలకొనడంతో పోలీసులు రంగంలోకి దిగారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఇంకా వివరాలు తెలియాల్సి ఉంది.

భారత ఆర్మీ ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసేలా వ్యాఖ్యలు: కిషన్ రెడ్డి

హైదరాబాద్, నవంబర్ 1: కాంగ్రెస్ పార్టీపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. పాకిస్థాన్ మీద కాంగ్రెస్ పార్టీ ప్రేమ, అభిమానం అజరామరమని.. గురువు నుంచి శిష్యుడి దాకా అదే వ్యామోహం అంటూ వ్యాఖ్యలు చేశారు. సోషల్ మీడియా ఎక్స్ వేదికగా కిషన్ రెడ్డి స్పందిస్తూ.. సర్జికల్ స్ట్రైక్స్, ఆపరేషన్ సింధూర్‌ను చులకన చేస్తూ భారతీయ సైనికుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసేలా మాట్లాడటం కాంగ్రెస్ పార్టీకి అలవాటుగా మారిపోయిందని మండిపడ్డారు. పాకిస్థాన్‌కు మద్దతుగా మాట్లాడుతూ భారత ఆర్మీని అగౌరవ పరుస్తున్నామనే సోయి లేకుండా కాంగ్రెస్ పార్టీ నేతలు మాట్లాడటం సిగ్గుచేటని ఆగ్రహం వ్యక్తం చేశారు.

పాకిస్థాన్ వైపుకు స్టాండ్ తీసుకొని శత్రు దేశం భాషలో మాట్లాడుతూ శత్రువుల మాటలను సిగ్గు లేకుండా వల్లెవేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి రాజ్యాంగబద్ధ హోదాలో ఉండి కూడా నిజానిజాలు తెలియకుండా, దేశానికి వ్యతిరేకంగా మాట్లాడటం సిగ్గుచేటన్నారు. ముఖ్యమంత్రికి తెలియని విషయం ఏంటంటే.. పాకిస్థాన్ భూభాగంలో దాక్కున్న ఉగ్రవాదులను, వారి స్థావరాలను భారత గైడెడ్ క్షిపణులు విజయవంతంగా మట్టుబెట్టాయని.. 11 ఎయిర్ బేస్‌లను పూర్తిగా ధ్వంసం చేశాయన్నారు. ముఖ్యమంత్రి, కాంగ్రెస్ నాయకులు ముందు ఈ విషయాలను తెలుసుకుని మాట్లాడాలని కిషన్ రెడ్డి హితవుపలికారు.

అహనా పెళ్ళంట మాట బీఆర్ఎస్ పార్టీకి సరిగ్గా సరిపోతుంది- కేటీఆర్‌కు టీపీసీసీ చీఫ్ కౌంటర్

హైదరాబాద్, నవంబర్ 1: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యలపై టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తీవ్రంగా స్పందించారు. అహనా పెళ్ళంట మాట బీఆర్ఎస్ పార్టీకి సరిగ్గా సరిపోతుందని కౌంటర్ ఇచ్చారు. సినిమాలో మాదిరి కోడిని వేలాడదీసి ఆశ చూపినట్లు నిరుద్యోగులకు ఉద్యోగాల ఆశ చూపి.. కేబినెట్ లో ఐదేళ్లు మహిళా మంత్రి లేకుండా ప్రభుత్వం నడిపిన నీచ చరిత్ర బీఆర్ఎస్ పార్టీది అని దుయ్యబట్టారు. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి ఓటేస్తే బీజేపీకి వేసినట్లేనని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్‌తో లోపాయికారి ఒప్పందంలో భాగంగానే జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో బీజేపీ ప్రాధాన్యత లేని అభ్యర్థిని నిలబెట్టిందని ఆరోపించారు. బీజేపీ, బీఆర్ఎస్ రెండు పార్టీలు ఒక్కటేనని ఘాటు వ్యాఖ్యలు చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ 8 సీట్లు గెలవడానికి బీఆర్ఎస్ సహకరించిందని ఆరోపించించారు. ఈ మేరకు మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడారు.

బీఆర్ఎస్ పార్టీ రుణం తీర్చుకోవడానికి బీజేపీ ప్రాధాన్యత లేని అభ్యర్థిని నిలబెట్టిందని దుయ్యబట్టారు. ఎన్డీఏ ప్రభుత్వం ప్రతి నిర్ణయంలో గులాబీ బాస్, మాజీ సీఎం కేసీఆర్ పాత్ర ఉందని ఆరోపించారు. రాష్ట్రపతి అధ్యక్ష పదవిని నుంచి మొదలుకొని ట్రిపుల్ తలాక్ వరకు బీజేపీకి కేసీఆర్ మద్దతు ఇచ్చారని అన్నారు. డబ్బుతో ఓట్లను కొలవడమనేది అనైతిక చర్య అని పేర్కొన్నారు. కాంగ్రెస్ వాళ్ళు ఇచ్చే రూ.5 వేలు తీసుకోండి.. బీఆర్ఎస్ పార్టీకి ఓటేయండి అంటూ కేటీఆర్ మాట్లాడటం ప్రజాస్వామ్యానికి విఘాతం కలిగించే చర్యగా పేర్కొన్నారు.

ఎలక్షన్ కమిషన్ తక్షణమే కేటీఆర్ పై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వెంజార్టీ అమలు చేశామన్నారు. కాంగ్రెస్ పార్టీ హామీలు అమలు చేసి ఓట్లు అడుగుతుందని వ్యాఖ్యానించారు. రాష్ట్రం వస్తే ఉద్యోగాలు వస్తాయని అమాయకులైన నిరుద్యోగులను బలిగొన్న చరిత్ర బిఆర్ఎస్ పార్టీదని ఫైర్ అయ్యారు. పదేళ్ల పాలనలో కేసీఆర్ కుటుంబంలో వారికి మాత్రమే ఉద్యోగాలు వచ్చాయని మండిపడ్డారు

బ్రెయిలీ లిపిలో భగవద్గీత, హనుమాన్ చాలీసా పుస్తకాల ఆవిష్కరణ

హైదరాబాద్, నవంబర్ 1: వేద సంరక్షణకు నడుం బిగించిన శ్రీవేదభారతి సంస్థ బ్రెయిలీ లిపిలో రచించిన, వెలువరించిన భగవద్గీత, హనుమాన్ చాలీసా పుస్తకాల ఆవిష్కరణ గురువారం జరిగింది. యాదాద్రి జిల్లా పిలాయిపల్లిలోని సప్తపర్ణి ఫౌండేషన్ సంస్థ గోశాలలో జరిగిన ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ హాజరై పుస్తకాలను ఆవిష్కరించారు.

శ్రీ వేదభారతి సంస్థ వ్యవస్థాపకులు, వాచస్పతి, సంస్కృత మిత్ర, సంస్కృత సేవా వ్రతి, వేద గణితవేత్త డాక్టర్ ఆర్వీఎస్ఎస్ అవధానులు ఆధ్వర్యంలో జరిగిన ఈ మహత్కార్యాన్ని గవర్నర్ ప్రశంసించారు. ఈ సందర్భంగా బ్రెయిలీ లిపిలో రచించిన వారిని కొనియాడారు.ఈ కార్యక్రమంలో చిన్మయ్ మిషన్ సెంటర్ స్వామి సర్వేషానంద, శంకర గురుకుల వేదాంత పాఠశాల మేనేజింగ్ ట్రస్టీ పద్మశ్రీ డా. సాయిబాబా గౌడ్, వేద పాఠశాల మేనేజింగ్ ట్రస్టీ బ్రహ్మశ్రీ శ్రీరామ ఘనపాఠి, కంచి కామకోటి పీఠం శ్రీకార్యం చల్లా విశ్వనాథ శాస్త్రి, మాజీ సీఎస్ ఐవైఆర్ కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

ఎనిమిది మంది ఐఏఎస్ అధికారుల బదిలీ

హైదరాబాద్ నవంబర్ 1 (ఎక్స్ ప్రెస్ న్యూస్); : రాష్ట్ర ప్రభుత్వం ఎనిమిది మంది ఐఏఎస్ అధికారులను బదిలీ చే సింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రా మకృష్ణారావు ఉత్తర్వులు జారీ చేశారు. ఫ్లాగ్‌షిప్ అభివృద్ధి కార్యక్రమాల అమలు విభాగం ప్రత్యేక ముఖ్య కార్యదర్శిగా సవ్యసాచి ఘోష్‌ను ప్రభు త్వం నియమించింది. ఈయన దీంతోపాటు సం క్షేమశాఖ ప్రత్యేక సిఎస్‌గా కొనసాగనున్నారు. ర వాణా శాఖ కమిషనర్‌గా కె.ఇలంబర్తిని నియమించడంతో పాటు పశు సంవర్ధకశాఖ కార్యదర్శి గా ఆయనకు అదనపు బాధ్యతలను అప్పగించారు. గిరిజన సంక్షేమ కార్యదర్శి, కమిషనర్‌గా అ నితా రామచంద్రన్‌కు అదనపు బాధ్యతలు అప్పగించన న్నారు. జీఏడి పొలిటికల్ ఇన్‌చార్జీగా ఇ. శ్రీధర్‌కు అదనపు బాధ్యతలు, ఆయిల్‌ఫెడ్ ఎండి గా యాస్మిన్ భాషాకు అదనపు బాధ్యతలు, ఎస్సీ అభివృద్ధి కమిషనర్‌గా జి. జితేందర్ రెడ్డిని నియమించడంతో పాటు ఎస్సీ సహకార సంస్థ ఎండి గా అదనపు బాధ్యతలు కల్పించారు. ఇక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలు ప్రత్యేక కార్యదర్శిగా సైదులుకు ఇన్‌చార్జీ బాధ్యతలను ప్రభుత్వం అప్పగించింది. ప్రస్తుతం సిఎస్ వద్దే మెట్రో పాలిటన్ అర్బన్ డెవలప్‌మెంట్ కార్యదర్శి బాధ్యతలను ఉంచుకున్నారు.

ప్రయాణికులకు అలర్ట్.. మెట్రో టైమింగ్స్ సవరణ

హైదరాబాద్, నవంబర్ 1: హైదరాబాద్ మెట్రో అధికారులు మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. మెట్రో ప్రయాణ సమయాల్లో సవరణ చేసినట్లు ప్రకటించారు. సవరించిన ప్రయాణ వేళల ప్రకారం వారంలోని అన్నిరోజుల్లో, అన్ని టెర్మినల్ స్టేషన్ల నుంచి మెట్రో సేవలు ఉదయం 6:00 గంటల నుంచి రాత్రి 11:00 గంటల వరకు మాత్రమే నడుస్తాయని పేర్కొన్నారు. సవరించిన ప్రయాణ వేళలు నవంబరు 3వ తేదీ నుంచి అమల్లోకి వస్తాయని స్పష్టం చేశారు. ఈ విషయాన్ని మెట్రో ప్రయాణికులు గమనించాలని సూచించారు. ప్రయాణికులు తమ ప్రయాణానికి అనుగుణంగా ప్లాన్ చేసుకోవాలని సూచించారు. ఈ మేరకు మెట్రో అధికారులు ఓ ప్రకటన విడుదల చేశారు.

బీసీ హాస్టల్‌లో విద్యార్థుల అస్వస్థత.. వెల్ఫేర్ ఆఫీసర్ సస్పెన్షన్

జోగులాంబ, నవంబర్ 1:జిల్లాలోని అల్లంపూర్ తాలూకా ఎర్రవల్లి మండలం ధర్మవరం ప్రభుత్వ బీసీ హాస్టల్‌లో విద్యార్థుల అస్వస్థతపై కలెక్టర్ బి.ఎం.సంతోష్ సీరియస్ అయ్యారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించడం, వంటశాల సిబ్బందిపై సరైన పర్యవేక్షణ లేకపోవడంతో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ జయరాములు విధుల నుంచి సస్పెండ్ చేశారు. ఘటనపై సమగ్ర పరిశీలన అనంతరం ఈ నిర్ణయం తీసుకున్నామని కలెక్టర్ వెల్లడించారు.

సస్పెన్షన్ కాలంలో జయరాములు జోగులాంబ గద్వాలలోనే ఉండాలని ఆదేశించారు. ముందస్తు లిఖిత అనుమతి పొందకుండా ప్రధాన కార్యాలయాన్ని విడిచి వెళ్ల కూడదని స్పష్టం చేశారు. ధర్మవరం ప్రభుత్వ బీసీ బాలుర వసతి గృహానికి తాత్కాలిక వెల్ఫేర్ ఇన్‌చార్జి ఆఫీసర్‌గా ఆలంపూర్ ఆఫీసర్ డి. శేఖర్‌ను నియమించినట్లు తెలిపారు.

సంబంధిత మండలాల ప్రత్యేక అధికారులు మండల పరిధిలోని రెసిడెన్షియల్ పాఠశాలలు, తహసీల్ పరిధిలోని ప్రభుత్వ వసతి గృహాలు, ఎంపీడీవో పరిధిలో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకం పాఠశాలలు, పురపాలక పరిధిలోని పాఠశాలలను మున్సిపల్ కమిషనర్ ప్రతి వారం ఒకసారి సందర్శించాలని ఆదేశించారు. విద్యార్థుల భోజన నాణ్యత, విద్యా భద్రత, మౌలిక వసతులు , త్రాగునీరు, మరుగుదొడ్లు, శుభ్రత తదితర అంశాలను సమీక్షించి, తగిన నివేదికను సమర్పించాలన్నారు.

వంటశాలలో భోజనం సిద్ధం చేసే సిబ్బంది, నిర్ణయించిన మెనూను ఖచ్చితంగా పాటించి,విద్యార్థులకు పరిశుభ్రమైన, నాణ్యమైన, పోషకాహార విలువలతో కూడిన భోజనాన్ని అందించాలని సూచించారు. ఎర్రవల్లి ఎస్సీ గురుకుల పాఠశాలలో ముగ్గురు విద్యార్థులు అల్పాహారం చేసిన అనంతరం స్వల్ప అస్వస్థతకు గురయ్యారని, వారిని వెంటనే గద్వాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి తగిన వైద్య చికిత్స అందించామని వెల్లడించారు.

కాబోయే భర్తతో కలిసి.. ప్రియుడ్ని చంపిన మహిళ

న్యూఢిల్లీ, నవంబర్ 1: ఒక మహిళ కాబోయే భర్తతో కలిసి ప్రియుడ్ని హత్య చేసింది. దర్యాప్తు చేసిన పోలీసులు వారిద్దరిని అరెస్ట్ చేశారు. హత్యకు సహకరించిన మరో ఇద్దరు వ్యక్తుల కోసం వెతుకుతున్నారు. దేశ రాజధాని ఢిల్లీలో ఈ సంఘటన జరిగింది. మిథాపూర్ ప్రాంతంలో 29 ఏళ్ల లక్ష్మి నివసిస్తున్నది. ఈస్ట్ వినోద్ నగర్‌కు చెందిన ఇన్సురెన్స్ ఏజెంట్‌చందర్‌తో ఆమెకు ఐదేళ్లుగా పరిచయం ఉన్నది. వారిద్దరి మధ్య ప్రేమాయణం నడిచింది.

కాగా, 26 ఏళ్ల కేశవ్‌తో కూడా లక్ష్మీకి లవ్ ట్రయాంగిల్ ఉన్నది. ఇటీవల వారిద్దరికి నిశ్చితార్థం జరిగింది. త్వరలో పెళ్లి చేసుకోవాలని నిర్ణయించారు.

ఇది తెలుసుకున్న చందర్, లక్ష్మిని బ్లాక్‌మెయిల్ చేశాడు. కేశవ్‌తో పెళ్లిని రద్దు చేసుకోకపోతే ఆమె జీవితాన్ని నాశనం చేస్తానని బెదిరించాడు.

మరోవైపు ప్రియుడు చందర్‌ను హత్య చేసేందుకు కాబోయే భర్తతో కలిసి లక్ష్మి కుట్రపన్నింది. అక్టోబర్ 25న చందర్‌ను మిథాపూర్‌కు రప్పించింది. ఫరీదాబాద్‌లోని ఆత్మద్ పూర్ సమీపంలోని నిర్జన ప్రదేశానికి బైక్‌పై తీసుకెళ్లింది. అక్కడ వేచి ఉన్న కేశవ్ తన ఇద్దరు స్నేహితులతో కలిసి తాడుతో చందర్ గొంతునొక్కాడు. అతడి తలపై కొట్టి హత్య చేశారు. ఆ తర్వాత మృతదేహాన్ని కాలువలో పడేశారు.

పత్రికా స్వేచ్ఛ సంకెళ్లు తొలగించేదెవరు !

(02 నవంబర్ "జర్నలిస్టులపై నేరాలకు శిక్షార్హతను అంతం చేసే అంతర్జాతీయ దినం" సందర్భంగా)

జర్నలిజం అంటే ఓ గెప్ప బాధ్యత. జర్నలిస్టు అంటే వాస్తవాలను వెలిసి తీసి ప్రజల ముందుంచే దూత. అలాంటి పవిత్రమైన జర్నలిస్టు వృత్తి ప్రమాదకరంగానే కాకుండా ప్రాణాంతకంగా కూడా మారుతున్నది. జర్నలిస్టులపై హత్యాయత్నాలు, వేధింపులు, బెదిరింపులు క్రమంగా పెరుగుతున్నాయి. జర్నలిస్టులపై జరిగిన బహిరంగా నేరాలకు సహితం శిక్షలు పడడం లేదు లేదా విచారణలు ఏండ్ల తరబడి కొనసాగుతూనే ఉన్నాయి. ప్రపంచవ్యాప్తంగా 2006-24 మధ్య 1,700 జర్నలిస్టులు హత్య చేయబడ్డారు. వీరిలో 10 శాతం కేసులు కూడా పరిష్కృతం కాలేదు. నవంబర్ 2009లో ఫిలిప్పీన్స్‌కు చెందిన 'మాగ్విందనావో లేదా అంపటువాన్ ఊచకోత'లో 32 మంది జర్నలిస్టులు/మీడియా కార్యకర్తలు హత్య చేయబడడం ఓ భయంకర రక్త చరిత్ర. 02 నవంబర్ 2013లో ఇద్దరు ఫ్రెంచ్ జర్నలిస్టులు హత్య చేయబడ్డారు.

జర్నలిస్టులు భద్రంగా పని చేస్తున్నారా !

జర్నలిస్టులపై జరిగుతున్న ఇలాంటి పలు భయానక విషయాలన్నింటినీ అధ్యయనం చేసిన ఐరాస 2013లో భావ ప్రకటనా స్వేచ్ఛకు పట్టం కడుతూ 02 నవంబర్ రోజుల ప్రతి ఏటా "జర్నలిస్టులపై నేరాలకు శిక్షార్హతలను అంతం చేసే అంతర్జాతీయ దినం (ఇంటర్నేషనల్ డే టు ఎండ్ ఇంప్యూనిటీ ఫర్ క్రైమ్స్ అగెనెస్ట్ జర్నలిస్ట్స్)" పాటించుట ఆనవాయితీగా మారింది. ఈ ఏడాది 2025 ఇతివృత్తంగా "పత్రికా, మీడియా స్వేచ్ఛపై కృత్రిమ మేధస్సు సాంకేతిక ప్రభావం" అనే అంశాన్ని తీసుకొని అవగాహన కల్పిస్తున్నారు.

2వ అతి పెద్ద ప్రింట్/ఎలక్ట్రానిక్ మీడియాగా భారతం:

1780లో "బెంగాల్ గెజిట్" అనబడే తొలి పత్రికను కొల్‌కతాలో ప్రారంభించారు. భారత్‌లో 500లకు పైగా శాటలైట్ చానెల్స్, 70,000లకు పైగా వార్తా పత్రికలు, 3 కోట్లకు పైగా కాపీల సర్కులేషన్లతో రెండవ అతి పెద్ద (చైనా తర్వాత) న్యూస్ పేపర్ మార్కెట్‌తో అనునిత్యం సమాచారాన్ని వితరణ చేసేతున్నారు.

2014 నుంచి నేటి వరకు భారత్‌లో 28 మంది వృత్తి నిబద్ధత కలిగిన జర్నలిస్టుల హత్యలు నమోదు అయ్యాయి. పర్యావరణ/మైనింగ్/ఇసుక మాఫియా/అన్వేషణాత్మక కథనాలకు సంబంధ జర్నలిస్టులు అధికంగా అక్రమార్కుల చేతుల్లో పట్ట పగలే హత్యలకు గురి అవుతున్నారు.

జర్నలిస్టు పెన్నును నొక్కి పడితే అక్రమార్కుల ఆటలకు అంతు ఉండదు. ప్రపంచంలో ఏ మూల ఏ రహస్యం జరిగిన క్షణాల్లో జర్నలిస్టులు పసిగట్టి బహిర్గత పరచడం చూస్తున్నాం.

ఇన్వెస్టిగేటివ్ జర్నలిస్టులు అత్యంత సాహసంతో వాస్తవాలను కళ్ల ముందుంచడానికి ఎంతో శ్రమ పడతారు. దుర్మార్గుల మోసాలను పసిగట్టిన జర్నలిస్టులను హత్య చేయడానికి కూడా మాఫియా వెనకాడడం లేదు.

4వ ఎస్టేట్‌గా భావించబడే జర్నలిజం నేడు పలు సవాళ్లను ఎదుర్కొంటూ కొనసాగుతున్నది. నీతి నిజాయితీ, నైతికత కలిగిన సమాజ నిర్మాణానికి జర్నలిస్టులు ప్రధాన భూమికను నిర్వహిస్తున్నారు. ఇలాంటి విలేకరుల వృత్తి నిబద్ధతకు సలాం చేస్తూ, వారిని ప్రోత్సహిద్దాం, సముచితంగా గౌరవిద్దాం.

-డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

సేంద్రియ గ్రామీణ ఉత్పత్తులకు ప్రాధాన్యతివ్వాలి : ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి

వరంగల్, నవంబర్ 1:ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని ప్రోత్సహించే దిశగా, సేంద్రియ వ్యవసాయం, చేనేత ఉత్పత్తులకు ప్రాధాన్యత ఇవ్వాలని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. శని వారం హనుమకొండ పబ్లిక్ గార్డె న్స్‌లోని నేరెళ్ల వేణుమాధవ్ కళాప్రాంగణంలో జాతీయ ఆర్గానిక్ రైతుల సంతను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ.. సేంద్రియ ఉత్పత్తుల వినియో గం మన ఆరోగ్యానికి మేలు చేస్తుం దని, గ్రామీణ రైతులు ఉత్పత్తి చేసే ఆర్గానిక్ ఆహార పదార్థాలు, నేటి మారుతున్న మోడరన్ ఫుడ్ కంటే ఎంతో మెరుగైనవి అన్నారు. ఈ సంత ద్వారా స్థానిక రైతులకు కొత్త మార్కెట్ అవకాశాలు లభిస్తాయని, వినియోగదారులు కూడా నాణ్యమైన సేంద్రియ ఉత్పత్తులను నేరుగా రైతుల వద్ద నుండే పొందగలరని చెప్పారు. అనంతరం ఎమ్మెల్యే, కలెక్టర్ ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లను పరిశీలించారు.రైతులు, చేనేత కార్మికులు, గిరిజన కళాకారులతో ప్రత్యక్షంగా మాట్లాడి, వారి ఉత్పత్తుల ప్రత్యేకతలు, ఎదుర్కొంటున్న సవాళ్ల గురించి స్వయంగా అడిగి తెలుసుకున్నారు. వారు ప్రదర్శించిన సేంద్రియ పంటలు, చేనేత వస్త్రాలు, గిరిజన హస్తకళా ఉత్పత్తులను ఎమ్మెల్యే నాయిని అభినందించారు.

జాతీయ ఐక్యతా దినోత్సవం సందర్భంగా ఐక్యతా ప్రతిజ్ఞ చేయించిన కేంద్రమంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్..

న్యూఢిల్లీ, నవంబర్ 1:జాతీయ ఐక్యతా దినోత్సవం సందర్భంగా నేడు ప్రధానమంత్రి కార్యాలయ అధికారులు దేశ ఐక్యత, సమగ్రతకు కట్టుబడి ఉంటామని చెబుతూ ఐక్యతా ప్రతిజ్ఞ చేశారు.

కేంద్ర శాస్త్ర,సాంకేతికశాఖ సహాయ మంత్రి (స్వతంత్ర బాధ్యత), ప్రధానమంత్రి కార్యాలయ సహాయ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ ఈ ప్రతిజ్ఞను చేయించారు.

ప్రధానమంత్రి ప్రిన్సిపల్ కార్యదర్శి డాక్టర్ పి.కె మిశ్రా , ప్రధాన మంత్రి రెండో ప్రిన్సిపల్ కార్యదర్శి శ్రీ శక్తికాంత దాస్, ప్రధానమంత్రి సలహాదారు శ్రీ తరుణ్ కపూర్, ప్రధానమంత్రి ప్రత్యేక కార్యదర్శి శ్రీ అతిష్ చంద్ర, ఇతర అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకుని.. ఐక్యతా, శక్తిమంతమైన భారత్ అనే ఆయన దార్శనికతను స్మరించుకుంటూ జాతీయ ఐక్యతా దినోత్సవాన్ని జరుపుకుంటున్నాం.

ప్రధానమంత్రి కార్యాలయం సామాజిక మాధ్యమం ఎక్స్‌లో ఇలా తెలిపింది.

ఈ కార్యక్రమంలో ప్రధాన మంత్రి ప్రధాన కార్యదర్శి డాక్టర్ పి.కె. మిశ్రా, ప్రధానమంత్రి రెండో ప్రిన్సిపల్ కార్యదర్శి శ్రీ శక్తికాంత దాస్, ప్రధానమంత్రి సలహాదారు శ్రీ తరుణ్ కపూర్, ప్రధానమంత్రి ప్రత్యేక కార్యదర్శి అతిష్ చంద్ర, ఇతర అధికారులు పాల్గొన్నారు"

దిల్ కీ బాత్: పుట్టుకతోనే గుండె జబ్బు బారిన పడి చికిత్స పూర్తయిన చిన్నారులతో మాట్లాడనున్న ప్రధానమంత్రి

న్యూఢిల్లీ, నవంబర్ 1:ఉదయం సుమారు 10 గంటల వేళకు, ఆయన 'దిల్ కీ బాత్' కార్యక్రమంలో భాగంగా 2500 మంది చిన్నారులతో భేటీ అవుతారు. వారందరికీ పుట్టుకతో వచ్చిన గుండె జబ్బును చికిత్స చేసిన నేపథ్యంలో, నవా రాయ్‌పూర్ అటల్ నగర్‌లోని శ్రీ సత్య సాయి సంజీవని ఆసుపత్రిలో 'జీవన దానం' పేరిట ఓ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

బ్రహ్మకుమారీల "శాంతి శిఖర్" ను ప్రధానమంత్రి ఉదయం దాదాపు 10 గంటల 45 నిమిషాలకు ప్రారంభిస్తారు. బ్రహ్మ కుమారీలకు ఆధ్యాత్మిక శిక్షణ, శాంతి, ధ్యాన సాధనల కోసం ఓ ఆధునిక కేంద్రంగా ఈ "శాంతి శిఖర్"ను నిర్మించారు..

ఉదయం సుమారు 11 గంటల 45 నిమిషాలకు, నవా రాయ్‌పూర్ అటల్ నగర్‌లోని ఛత్తీస్‌గఢ్ విధానసభ నూతన భవనంలో భారత్ రత్న, పూర్వ ప్రధాని శ్రీ అటల్ బిహారీ వాజ్‌పేయీ విగ్రహాన్ని ప్రధానమంత్రి ఆవిష్కరిస్తారు. పర్యావరణ అనుకూల భావన నుంచి స్ఫూర్తిని పొంది నిర్మించిన ఛత్తీస్‌గఢ్ విధానసభ కొత్త భవనాన్ని ప్రధానమంత్రి సందర్శించి, భవనాన్ని ప్రారంభిస్తారు. భవనానికి అవసరమైన కరెంటును సౌర ఇంధనంతో సమకూర్చుకొనేందుకు కావలసిన ఏర్పాట్లను చేశారు. వాన నీటి ఇంకుడు గుంతల వ్యవస్థను కూడా సమకూర్చారు.. ఈ కార్యక్రమంలో ఆహ్వానితులను ఉద్దేశించి ప్రధానమంత్రి ప్రసంగించనున్నారు.

మధ్యాహ్నం సుమారు ఒకటిన్నర గంటల వేళ, షహీద్ వీర్ నారాయణ్ సింగ్ స్మారక, గిరిజన స్వాతంత్ర్య యోధుల మ్యూజియానికి ప్రధాన మంత్రి వెళ్లి, మ్యూజియాన్ని ప్రారంభిస్తారు. రాష్ట్ర గిరిజనుల ధైర్య సాహసాలు, వారు చేసిన త్యాగాలు, వారి దేశభక్తిని ఈ మ్యూజియం కళ్లకు కడుతుంది. మ్యూజియం పోర్టల్‌నూ, స్వాతంత్ర్య యోధుల గౌరవార్థం "ఆది శౌర్య" పేరుతో సిద్ధం చేసిన ఒక ఎలక్ట్రానిక్ పుస్తకం (ఈ-బుక్)నూ ప్రధానమంత్రి ఆవిష్కరిస్తారు. షహీద్ వీర్ నారాయణ్ సింగ్ గుర్రం మీద స్వారీ చేస్తున్న భంగిమలో స్మారక స్థలంలో నెలకొల్పిన విగ్రహాన్ని కూడా ప్రధానమంత్రి ఆవిష్కరిస్తారు.

ఛత్తీస్‌గఢ్ రజత్ మహోత్సవ్‌లో మధ్యాహ్నం దాదాపు 2 గంటల 30 నిమిషాలకు ప్రధానమంత్రి పాల్గొంటారు. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసి 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. రోడ్లు, పరిశ్రమ, ఆరోగ్యసంరక్షణ, ఇంధనం వంటి ముఖ్య రంగాల్లో రూ. 14,260 కోట్ల విలువైన అనేక అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రధానమంత్రి ప్రారంభోత్సవంతో పాటు, శంకుస్థాపనలు కూడా చేస్తారు.

గ్రామీణ ప్రాంతాల్లో జీవనోపాధిని బలోపేతం చేసే లక్ష్యంతో ఛత్తీస్‌గఢ్‌లోని 9 జిల్లాల్లో నిర్మించిన 12 స్టార్టప్ విలేజ్ ఆంత్రప్రన్యోర్‌షిప్ ప్రోగ్రాం (ఎస్‌వీఈపీ) బ్లాకులను ప్రధానమంత్రి ప్రారంభిస్తారు. నిర్మాణం పూర్తయిన 3 లక్షల 51 వేల ఇళ్ల గృహ ప్రవేశాలకు సంబంధించిన కార్యక్రమంలోనూ ఆయన పాలుపంచుకుంటారు. రాష్ట్రవ్యాప్తంగా వల్లె ప్రాంతాల కుటుంబాలు ఆత్మగౌరవంతో, సురక్షితంగా జీవించడానికి పూచీపడేలా ప్రధాన్‌మంత్రీ ఆవాస్ యోజన (గ్రామీణ్) కింద లబ్ధిదారులు 3 లక్షల మందికి రూ. 1200 కోట్ల కిస్తును శ్రీ మోదీ అందజేస్తారు.

సంధానాన్ని మెరుగుపరిచే ఉద్దేశంతో, భారత్‌మాలా పరియోజనలో భాగంగా భారతీయ జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్‌హెచ్‌ఏఐ) దాదాపు రూ. 3,150 కోట్ల ఖర్చుతో చేపట్టే నాలుగు దోవల గ్రీన్‌ఫీల్డ్ హైవే ప్రాజెక్టుకు ప్రధానమంత్రి శంకుస్థాపన చేస్తారు. పాతాళ్‌గావ్-కుంకురీ నుంచి ఛత్తీస్‌గఢ్-ఝార్ఖండ్ సరిహద్దు వరకు ఈ హైవేను అభివృద్ధిపరుస్తారు. ఈ వ్యూహాత్మక కారిడర్ కొర్బా, రాయ్‌గఢ్, జశ్పూర్, రాంచీ, జంషెడ్‌పుర్ లోని కీలక బొగ్గు గనులనూ, పారిశ్రామిక మండలాలనూ, ఉక్కు కర్మాగారాలనూ కలుపుతుంది. ఈ కారిడర్ ఒక ప్రధాన ఆర్థిక వాహినిలా పనిచేస్తూ, ప్రాంతీయ వాణిజ్య సంబంధాలను పటిష్టపరచడంతో పాటుగా మధ్య భారతాన్ని దేశంలోని తూర్పు ప్రాంతాలతో ఏకీకరిస్తుంది.

బస్తర్, నారాయణ్‌పుర్ జిల్లాల్లో అనేక చోట్ల మీదుగా విస్తరించిన 130డీ జాతీయ రహదారి (నారాయణ్‌పుర్- కస్తూర్‌మేటా- నీలాంగుర్-మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతాల్లో) నిర్మాణం, ఉన్నతీకరణల ప్రాజెక్టు పనులకు కూడా ప్రధానమంత్రి శంకుస్థాపన చేస్తారు. ఎన్‌హెచ్-130సీ జాతీయ రహదారిని (మదంగాముడా-దేభోగ్-ఒడిశా సరిహద్దులోనిది) రెండు దోవలు కలిగిన పక్కా హైవేగా ఉన్నతీకరించే ప్రాజెక్టును కూడా ప్రధానమంత్రి ప్రారంభిస్తారు. వీటితో గిరిజన ప్రాంతాల్లో, సుదూర ప్రాంతాల్లో రహదారి సంధానం చెప్పుకోదగిన రీతిన మెరుగపడి, ఆరోగ్యసంరక్షణ, విద్యా సంబంధిత సేవలు, మార్కెట్ల వరకు చేరుకోవడం సులభతరమవడమే కాకుండా మారుమూల ప్రాంతాల్లో సామాజిక, ఆర్థిక పురోగతికి కూడా దన్ను లభిస్తుంది.

విద్యుత్తు రంగంలోని ప్రాంతీయ ఈఆర్-డబ్ల్యూఆర్ ఇంటర్‌కనెక్షన్ ప్రాజెక్టును కూడా ప్రధానమంత్రి ప్రారంభిస్తారు. దీంతో తూర్పు, పశ్చిమ గ్రిడ్ల మధ్య అంతర ప్రాంతీయ విద్యుత్తు బదలాయింపు సామర్థ్యం 1600 మెగావాట్ల మేరకు వృద్ధి చెందుతుంది. గ్రిడ్ విశ్వసనీయత మెరుగై పూర్తి ప్రాంతంలో కరెంటు నరఫరా స్థిరత్వాన్ని సంతరించుకొంటుంది.

ఛత్తీస్‌గఢ్‌లో విద్యుత్తు రంగ మౌలిక సదుపాయాల స్వరూపాన్ని పటిష్ఠపరిచి, నరఫరాలో విశ్వసనీయతను మెరుగుపరిచే, ట్రాన్స్‌మిషన్ సామర్థ్యాన్ని పెంచే ధ్యేయంతో రూ. 3,750 కోట్ల కన్నా ఎక్కువ ఖర్చుతో అమలుపరచనున్న అనేక ఇంధన రంగ ప్రాజెక్టులను ప్రధానమంత్రి ప్రారంభోత్సవం, జాతికి అంకితమివ్వడం, శంకుస్థాపనలు చేయనున్నారు.

పునర్వ్యవస్థీకరించిన పంపిణీ రంగ పథకం (ఆర్‌డీఎస్‌ఎస్)లో భాగంగా, రమారమి రూ. 1,860 కోట్ల విలువైన పనులను ప్రధాన మంత్రి ప్రారంభిస్తారు. కొత్త విద్యుత్తు లైన్ల నిర్మాణం, ఫీడర్ విభజన, ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు, కండక్టర్ల రూపాంతరణ, గ్రామీణ వ్యవసాయ విద్యుత్తు సరఫరాలో మెరుగుదలను ఉద్దేశించిన లో-టెన్షన్ నెట్‌వర్కును పటిష్ఠపరచడం ఈ పనుల్లో భాగంగా ఉన్నాయి. తొమ్మిది విద్యుత్తు సబ్‌స్టేషన్లను కూడా ప్రధానమంత్రి ప్రారంభిస్తారు. ఈ సబ్‌స్టేషన్లను సుమారు రూ. 480 కోట్ల ఖర్చుతో రాయ్‌పుర్, బిలాస్‌పుర్, దుర్గ్, బేమేతరా, గరియాబంద్, బస్తర్ వంటి జిల్లాల్లో నిర్మించారు. వీటితో 15 లక్షల మందికి పైగా ప్రజలకు వోల్టేజీ హెచ్చుతగ్గులకు లోనుకాకుండానూ, కరెంటు కోతలు తగ్గిపోయి, గిరిజన ప్రాంతాలూ, సుదూర ప్రాంతాలకు కూడా విద్యుత్తు సౌకర్యం పక్కాగా అందుబాటులోకి వస్తుంది. కాంకేర్, బలోదాబజార్-భాటాపారాలలో ప్రధాన సౌకర్యాలు సహా రూ. 1,415 కోట్ల కన్నా ఎక్కువ ఖర్చుతో కొత్త సబ్‌స్టేషన్లు, ట్రాన్స్‌మిషన్ ప్రాజెక్టులకు ప్రధానమంత్రి శంకుస్థాపన చేయనున్నారు.

పెట్రోలియం, సహజవాయు రంగం విషయానికి వస్తే, రాయ్‌పుర్‌లో హెచ్‌పీసీఎల్ నిర్మించిన అత్యాధునిక పెట్రోలియం ఆయిల్ డిపోను ప్రధానమంత్రి ప్రారంభించనున్నారు. రూ. 460 కోట్ల ఖర్చుతో నిర్మించిన ఈ డిపోలో 54,000 కిలోలీటర్ల పెట్రోలు, డీజిల్, ఇథెనాల్ నిల్వ చేయొచ్చు. ఈ కేంద్రం ఒక ప్రధాన ఇంధన కూడలిగా తన సేవల్ని అందించనుంది. దీంతో ఛత్తీస్‌గఢ్, చుట్టుపక్కల రాష్ట్రాకు నిరంతరాయంగా సరఫరా చేసేందుకు వీలు ఉంటుంది. 10,000 కేఎల్ ఇథెనాల్ నిల్వ సామర్థ్యం కలిగి ఉండే ఈ డిపో.. ఇథెనాల్ మిశ్రణ కార్యక్రమానికీ సాయపడుతుంది. ఫలితంగా శిలాజ జనిత ఇంధనంపై ఆధారపడాల్సిన అవసరం తగ్గి స్వచ్ఛ ఇంధన వినియోగం పెరుగుతుంది.

దాదాపు రూ. 1,950 కోట్ల ఖర్చుతో నిర్మించిన 489 కిలోమీటర్ల పొడవైన నాగ్‌పూర్-ఝార్సుగూడ సహజవాయు గొట్టపుమార్గాన్ని కూడా ప్రధానమంత్రి జాతికి అంకితం చేస్తారు. ఈ ప్రాజెక్టు దేశానికి అవసరమయ్యే ఇంధనంలో సహజవాయు వాటాను 15 శాతానికి పెంచడంలోనూ, "ఒకే దేశం, ఒకే గ్యాస్ గ్రిడ్" దృష్టికోణాన్ని సాకారం చేయడంలోనూ ఓ కీలక పాత్రను పోషిస్తుంది. ఇది ఛత్తీస్‌గఢ్‌లోని 11 జిల్లాలను జాతీయ గ్యాస్ గ్రిడ్‌కు కలిపి, ఈ ప్రాంతంలో పారిశ్రామిక అభివృద్ధిని విస్తరించడంతో పాటు స్వచ్ఛ ఇంధనాన్ని తక్కువ ఖర్చులో అందించనుంది.

పారిశ్రామిక అభివృద్ధినీ, ఉద్యోగకల్పననూ ప్రోత్సహించడానికి రెండు స్మార్ట్ ఇండస్ట్రియల్ ఏరియాల నిర్మాణానికి ప్రధానమంత్రి శంకుస్థాపన చేయనున్నారు. వీటిలో జాంజ్‌గీర్-చాంపా జిల్లాలోని సిలాదేహీ-గత్వా-బీరా లో ఒకటీ, రాజ్‌సండ్‌గాఁవ్ జిల్లాలోని బిజ్లేతాలాలో రెండోదీ ఏర్పాటు కానున్నాయి. ప్రధానమంత్రి నవా రాయ్‌పూర్ అటల్ నగర్‌లో ఒక ఫార్మాస్యుటికల్ పార్కుకు శంకుస్థాపన చేస్తారు. ఈ పార్కును ఔషధ నిర్మాణ సంస్థలూ, ఆరోగ్య సంరక్షణ ప్రధాన తయారీ సంస్థల స్థాపన కోసమే ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తున్నారు.

కొత్తగా అయిదు ప్రభుత్వ వైద్య కళాశాలల నిర్మాణానికి ప్రధానమంత్రి శంకుస్థాపన చేస్తారు. ఈ వైద్య కళాశాలలను మనేంద్రగఢ్, కబీర్‌ధామ్, జాంజ్‌గీర్-చాంపా, గీదమ్ (దంతేవాడా)లతోపాటు బిలాస్‌పుర్‌లోని ప్రభుత్వ ఆయుర్వేద కళాశాల, ఆసుపత్రి పరిసరాల్లో నిర్మిస్తారు. దీంతో ఆరోగ్యసంరక్షణ రంగానికి సూతనోత్తేజం అందుతుంది. ఈ ప్రాజెక్టులు ఛత్తీస్‌గఢ్ నలుమూలలా వైద్య విద్య సదుపాయాలను బలపరచడమే కాక ఆరోగ్యసంరక్షణ సేవల లభ్యతను విస్తరించడంతో పాటు సాంప్రదాయక వైద్యం పట్ల ప్రజలు మొగ్గు చూపేటట్లు తోడ్పడతాయి.

1,466 మంది సిబ్బందికి 2025 సంవత్సరానికి గానూ 'కేంద్రీయ గృహమంత్రి దక్షతా పదక్' అవార్డులు

న్యూఢిల్లీ, నవంబర్ 1:వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు (యూటీలు), కేంద్ర సాయుధ పోలీసు దళాలు (సీఏపీఎఫ్‌లు), కేంద్ర పోలీసు సంస్థల (సీపీఓలు)కు చెందిన 1,466 మంది సిబ్బందికి 2025 సంవత్సరానికి గానూ 'కేంద్రీయ గృహమంత్రి దక్షతా పదక్' అవార్డులను ప్రకటించారు.

అత్యుత్తమ పనితీరుని గుర్తించటం, ఉన్నత స్థాయి వృత్తిపరమైన ప్రమాణాలను ప్రోత్సహించటం, సంబంధిత అధికారులు, ఉద్యోగుల మనోధైర్యాన్ని పెంచటానికి నాలుగు రంగాల్లోని సిబ్బందికి ఈ అవార్డులు ప్రదానం చేస్తారు.

పోలీసు సిబ్బంది నైతిక స్థైర్యాన్ని పెంచాలన్న ఉద్దేశంతో ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర హోం మంత్రి, సహకార మంత్రి శ్రీ అమిత్ షా మార్గదర్శకత్వంలో 'కేంద్రీయ గృహమంత్రి దక్షతా పదక్' అవార్డులు ప్రారంభమయ్యాయి.

"కేంద్రీయ గృహమంత్రి దక్షతా పదక్" అవార్డులను 2024 ఫిబ్రవరి 1న వెలువరించిన నోటిఫికేషన్ ద్వారా భారత ప్రభుత్వ హోం మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసింది. దేశవ్యాప్తంగా ఉన్న పోలీస్ బలగాలు, భద్రతా సంస్థలు, రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల కేంద్ర పోలీసు సంస్థలు (సీపీఓలు), కేంద్ర సాయుధ పోలీసు బలగాలు (సీఏపీఎఫ్ లు), ఇంటెలిజెన్స్ వింగ్/బ్రాంచ్/స్పెషల్ బ్రాంచ్ సభ్యులు, ఫోరెన్సిక్ సైన్స్ (కేంద్రం, రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు) విభాగాల వారికి 'కేంద్రీయ గృహమంత్రి దక్షతా పదక్' అవార్డులను ప్రదానం చేస్తారు. ఆయా విభాగాల్లో అత్యుత్తమ ప్రతిభ, దర్యాప్తులో విశిష్ట సేవలు, అసాధారణ ప్రదర్శన, తిరుగులేని, సాహసోపేతమైన ఇంటెలిజెన్స్ సేవ, ఫోరెన్సిక్ సైన్స్ రంగంలో ప్రభుత్వ శాస్త్రవేత్తలు చేసిన కృషిని గుర్తిస్తూ ఈ అవార్డులను అందజేస్తారు.

ఏటా అక్టోబర్ 31న సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా 'కేంద్రీయ గృహమంత్రి దక్షతా పదక్' అవార్డులను ప్రకటిస్తారు.

సర్దార్ వల్లభ్‌భాయి పటేల్ 150వ జయంతికి నివాళులు అర్పిస్తున్న భారత్: ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ

న్యూఢిల్లీ, నవంబర్ 1:సర్దార్ వల్లభ్‌భాయి పటేల్ 150వ జయంతి సందర్భంగా భారతదేశం ఆయనకు నివాళులు అర్పిస్తోందని ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ అన్నారు.

సర్దార్ వల్లభ్‌భాయి పటేల్ వారసత్వాన్ని ప్రధానమంత్రి గౌరవ ప్రపత్తులతో స్మరించుకొంటూ, భారతదేశ ఏకీకరణలో పటేల్ ప్రేరణాశక్తిగా నిలిచారన్నారు. దేశం స్వాతంత్ర్యాన్ని సాధించుకున్న తరువాతి కాలంలో, భారత భవితకు రూపురేఖల నివ్వడంతో పటేల్ నిర్జయాత్మక పాత్రను పోషించారని ప్రధానమంత్రి అన్నారు. జాతీయ సమగ్రత పట్ల, సుపరిపాలన పట్ల, ప్రజాసేవ పట్ల సర్దార్ పటేల్‌కు ఉన్న తిరుగులేని నిబద్ధత రాబోయే తరాలకు కూడా స్ఫూర్తిని అందిస్తూ ఉంటుందని శ్రీ మోదీ అన్నారు.

సమైక్య, ప్రబల, స్వయంసమృద్ధియుక్త భారత్‌ను ఆవిష్కరించే అంశంలో సర్దార్ పటేల్ దృష్టికోణాన్ని సాకారం చేయాలని దేశ ప్రజలంతా సంకల్పించుకొన్నారని ప్రధానమంత్రి పునరుద్ఘాటించారు.

"సర్దార్ వల్లభ్‌భాయి పటేల్ 150వ జయంతి సందర్భంగా భారతదేశ ప్రజానీకం ఆయనకు నివాళులను అర్పిస్తోంది. భారత్‌ను ఏకీకరించడంలో ఆయన ప్రేరణ శక్తిగా నిలిచారు. మన దేశం స్వాతంత్ర్యం సాధించుకున్న తరువాతి కాలంలో భారత్ భాగ్యాన్ని తీర్చిదిద్దారాయన. జాతీయ సమగ్రత పట్ల, సుపరిపాలన పట్ల, ప్రజాసేవ పట్ల ఆయన అచంచల నిబద్ధత భావి తరాల వారికి స్ఫూర్తిని అందిస్తూ ఉంటుంది. సమైక్య, సశక్త, ఆత్మనిర్భర్ భారత్ అవతరించాలన్న ఆయన దృష్టికోణాన్ని సాకారం చేస్తామన్న మన ఉమ్మడి సంకల్పాన్ని కూడా పునరుద్ఘాటిద్దాం" అని పేర్కొన్నారు.

హైదరాబాద్ - విజయవాడ జాతీయ రహదారిపై వాహనాల రద్దీ

హైదరాబాద్, నవంబర్ 1: హైదరాబాద్ - విజయవాడ జాతీయ రహదారిపై వాహనాల రద్దీ పెరిగింది. చిట్యాల వద్ద రైల్వే బ్రిడ్జి కింద భారీగా వరద నీరు చేరింది. నాలుగు మోటార్లతో వరద నీటిని అగ్నిమాపక సిబ్బంది తోడేస్తుంది. ఈ క్రమంలో జాతీయ రహదారిపై రాకపోకలు నెమ్మదిగా సాగుతున్నాయి. దీంతో చిన్న వాహనాలను ట్రాఫిక్ పోలీసులు దారి మళ్లించారు. విజయవాడ వెళ్లే వాహనాలను పెద్దకాపర్తి, రామన్నపేట మీదుగా మళ్లించారు. హైదరాబాద్ వైపు వెళ్లే వాహనాలను చిట్యాల, రామన్నపేట, పెద్దకాపర్తి మీదుగా మళ్లించారు.

దాదాపు రూ.31.95 కోట్ల ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్‌ను ఓ సంస్థ మోసపూర్వకంగా రాబట్టుకొందని తెలుసుకున్న సీజీఎస్టీ ఢిల్లీ సౌత్ కమిషనరేట్.. ఒకరి అరెస్టు

న్యూఢిల్లీ, నవంబర్ 1:ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ (ఐటీసీ) సదుపాయాన్ని మోసపూర్వకంగా రాబట్టుకొంటున్న ఒక భారీ వ్యవహారాన్ని సీజీఎస్టీ ఢిల్లీ సౌత్ కమిషనరేట్‌కు చెందిన ఎగవేత నిరోధక శాఖ వెలుగులోకి తీసుకువచ్చింది. దాదాపు రూ. 31.95 కోట్ల మేరకు వస్తువులు, సేవల పన్ను (జీఎస్టీ) ఎగవేతకు పాల్పడినందుకు వాణిజ్య సంస్థ డైరెక్టరును అరెస్టు చేసి, సాధికార న్యాయ సంస్థ ఎదుట హాజరు పరిచారు. సాధికార న్యాయ సంస్థ అతడిని 14 రోజుల పాటు న్యాయబద్ధ నిర్బంధానికి పంపించింది. వస్తువులను లేదా సేవలను అందించకుండానే అందించినట్లు చెలానాలను చూపించి, దగా చేసి ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్‌ను పొందిన విషయం దర్యాప్తులో బయటపడింది.

ఎగవేత నిరోధక విభాగం నిర్దిష్ట రహస్య సమాచారాన్ని ఇవ్వడంతో, అనుమానాస్పద సరఫరా వ్యవస్థపైన ఆరా తీయడం మొదలుపెట్టారు. సరుక

దేశం కోసం ప్రాణత్యాగం చేసిన వారిని గౌరవించడం ద్వారా 'దేశం ముందు' అనే స్ఫూర్తిని బలోపేతం చేస్తున్నాం

న్యూఢిల్లీ, నవంబర్ 1:గుజరాత్‌లోని కెవాడియాలో ఈ రోజు నిర్వహించిన రాష్ట్రీయ ఏక్తా దివస్ కార్యక్రమంలో ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి మాట్లాడుతూ, సర్దార్ పటేల్ 150వ జయంతి ఒక చరిత్రాత్మక సందర్భమని అన్నారు. ఏక్తా నగర్‌లోని ఉదయం దివ్యమైన, విశాల దృశ్యంగా ఆరాధనా భావాన్ని కలిగిస్తోందని అభివర్ణించిన శ్రీ మోదీ... సర్దార్ పటేల్ పాదాల వద్ద చేరిన నేటి ఈ జన సమూహపు ఐక్యతా స్ఫూర్తితో దేశం ఒక చిరస్మరణీయ అనుభవాన్ని పొందుతోందన్నారు. దేశవ్యాప్తంగా జరిగిన ఐక్యతా పరుగు కార్యక్రమాన్ని... ఆ కార్యక్రమంలో కోట్లాది మంది భారతీయుల ఉత్సాహంతో కూడిన భాగస్వామ్యాన్ని ఆయన ప్రముఖంగా ప్రస్తావించారు. దీని ద్వారా నవ భారత్ సంకల్పం స్పష్టంగా అవగతమవుతోందని ప్రధానమంత్రి స్పష్టం చేశారు. ఇప్పటివరకు నిర్వహించిన కార్యక్రమాలు, నిన్నటి సాయంత్రం జరిగిన అద్భుతమైన ప్రదర్శనను ప్రస్తావిస్తూ... అవి గత కాలపు సంప్రదాయాలను, వర్తమానపు శ్రమనూ-శౌర్యాన్నీ, భవిష్యత్తు విజయాల సంగ్రహావలోకనాన్ని ప్రతిబింబిస్తున్నాయని ప్రధానమంత్రి వ్యాఖ్యానించారు. సర్దార్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకుని ఒక స్మారక నాణెం, ప్రత్యేక పోస్టల్ స్టాంపును విడుదల చేసినట్లు ఆయన తెలియజేశారు. సర్దార్ పటేల్ జయంతి, రాష్ట్రీయ ఏక్తా దివస్ సందర్భంగా దేశంలోని 140 కోట్ల మంది పౌరులకు ప్రధానమంత్రి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

చరిత్రను రాయడంలో సమయం వృధా చేయకుడా... చరిత్ర సృష్టించేందుకు కృషి చేయాలని సర్దార్ పటేల్ నమ్మేవారని ప్రధానమంత్రి శ్రీ మోదీ అన్నారు. సర్దార్ పటేల్ జీవిత కథ అంతటా ఈ నమ్మకం స్పష్టంగా కనిపిస్తుందనీ... ఆయన అనుసరించిన విధానాలు, తీసుకున్న నిర్ణయాలు చరిత్రలో ఒక కొత్త అధ్యాయాన్ని సృష్టించాయని శ్రీ మోదీ స్పష్టం చేశారు. స్వాతంత్ర్యం తర్వాత 550కి పైగా సంస్థానాలను ఏకం చేయడం ద్వారా సర్దార్ పటేల్ అసాధ్యాన్ని సుసాధ్యం చేశారన్నారు. 'ఏక్ భారత్, శ్రేష్ఠ భారత్' దార్శనికత సర్దార్ పటేల్‌కు అత్యంత ముఖ్యమైందనీ... అందుకే ఆయన జయంతి సహజంగానే జాతీయ ఐక్యతకు ఒక గొప్ప వందగగా మారిందని ప్రధానమంత్రి తెలిపారు. 140 కోట్ల మంది భారతీయులు ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవాన్ని, జనవరి 26న గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకున్నట్లుగానే నేడు ఏక్తా దివస్‌నూ జరుపుకొంటున్నారని ఆయన పేర్కొన్నారు. కోట్లాది మంది ప్రజలు ఈ రోజు ఐక్యతా ప్రతిజ్ఞ చేసి, దేశ ఐక్యతను బలోపేతం చేసే చర్యలను ప్రోత్సహించాలని సంకల్పించారని ఆయన తెలియజేశారు. ఏక్తా నగర్‌లోని ఏక్తా మాల్, ఏక్తా గార్డెన్ ఐక్యతా స్ఫూర్తిని మరింత బలోపేతం చేసే చిహ్నాలుగా నిలుస్తున్నాయని ప్రధానమంత్రి వ్యాఖ్యానించారు.

"దేశ ఐక్యతను బలహీనపరిచే ప్రతి చర్యనూ ప్రతి పౌరుడూ నివారించాలి" అని ప్రధానమంత్రి పిలుపునిచ్చారు. ఇది దేశ ప్రస్తుత అవసరం... ప్రతి భారతీయుడికి ఏక్తా దివస్ అందించే ప్రధాన సందేశం అని ఆయన స్పష్టం చేశారు. సర్దార్ పటేల్ దేశ సార్వభౌమత్వానికి అత్యంత ప్రాధాన్యమిచ్చారని ఆయన తెలిపారు. సర్దార్ పటేల్ మరణం తరువాతి కాలంలో వరుసగా అధికారంలో ఉన్న ప్రభుత్వాలు జాతీయ సార్వభౌమాధికారం పట్ల అదే తీవ్రతను ప్రదర్శించలేదని ఆయన విచారం వ్యక్తం చేశారు. కాశ్మీర్‌లో జరిగిన తప్పులు, ఈశాన్యంలోని నవాళ్లు, దేశవ్యాప్తంగా నక్సల్-మావోయిస్ట్ తీవ్రవాదం వ్యాప్తి భారత సార్వభౌమత్వానికి ప్రత్యక్ష ముప్పుగా మారాయన్నారు. సర్దార్ పటేల్ విధానాలను అనుసరించడానికి బదులుగా... నాటి ప్రభుత్వాలు వెన్నెముక లేని విధానాన్ని ఎంచుకున్నాయనీ, దాని పర్యవసానాలను హింస, రక్తపాతం రూపంలో దేశం భరించిందని ప్రధానమంత్రి వ్యాఖ్యానించారు.

సర్దార్ పటేల్ ఇతర సంస్థానాలను విజయవంతంగా విలీనం చేసినట్లుగానే... కాశ్మీర్ మొత్తాన్నీ భారత్‌లో కలపాలని ఆకాంక్షించిన విషయం నేటి యువతరంలో చాలా మందికి తెలియకపోవచ్చన్న శ్రీ మోదీ... అప్పటి ప్రధానమంత్రి దీనికి అనుమతించలేదని తెలిపారు. కాశ్మీర్‌ను ప్రత్యేక రాజ్యాంగం, ప్రత్యేక చిహ్నం కేటాయించి మరీ విభజించారని శ్రీ మోదీ పేర్కొన్నారు. కాశ్మీర్ విషయంలో అప్పుడు అధికారంలో ఉన్న పార్టీ చేసిన తప్పు కారణంగా దశాబ్దాలుగా దేశంలో అశాంతి కొనసాగుతోందని ఆయన వ్యాఖ్యానించారు. వారి బలహీనమైన విధానాల కారణంగానే కాశ్మీర్‌లో కొంత భాగాన్ని పాకిస్తాన్ అక్రమంగా ఆక్రమించిందనీ... ఆ దేశం ఉగ్రవాదాన్ని మరింత పెంచిపోషించిందని తెలిపారు. ఈ తప్పుడు చర్యలకు కాశ్మీర్‌తో పాటు యావత్ దేశం భారీ మూల్యం చెల్లించాయని ప్రధానమంత్రి స్పష్టం చేశారు. అయినప్పటికీ అప్పటి ప్రభుత్వం ఉగ్రవాదం ముందు తలొగ్గడం కొనసాగించిందని ఆయన విమర్శించారు.

సర్దార్ పటేల్‌లా గొప్ప పనులు చేయలేని ప్రస్తుత ప్రతిపక్ష పార్టీ ఆయన దార్శనికతనూ మరచిపోయిందని శ్రీ మోదీ విమర్శించారు. 2014 తర్వాత దేశం మరోసారి సర్దార్ పటేల్ స్ఫూర్తితో ఉక్కులాంటి సంకల్పాన్ని చూసిందని ఆయన స్పష్టం చేశారు. ఆర్టికల్ 370 సంకెళ్ల నుంచి కాశ్మీర్ విముక్తి పొంది ప్రధాన స్రవంతిలో మూర్తిగా కలిసిపోయిందని ప్రధానమంత్రి తెలిపారు. పాకిస్తాన్‌తో పాటు, ఉగ్రవాదులకూ ఇప్పుడు భారత్ నిజమైన బలం తెలిసిందని ఆయన వ్యాఖ్యానించారు. ఆపరేషన్ సిందూర్ గురించి ప్రస్తావిస్తూ... ఎవరైనా భారతదేశాన్ని సవాలు చేయడానికి ధైర్యం చేస్తే, మన దేశం శత్రు భూభాగంపై నేరుగా దాడి చేయడం ద్వారా తన స్పందనను తెలియజేస్తుందని ప్రపంచం మొత్తం చూసిందని ప్రధానమంత్రి అన్నారు. భారత్ ప్రతిస్పందన ఎల్లప్పుడూ బలంగా, నిర్ణయాత్మకంగా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ఇది భారత శత్రువులకు ఒక సందేశం - "ఇది ఉక్కు మనిషి సర్దార్ పటేల్ దేశం... ఇది తన భద్రత, ఆత్మగౌరవం విషయంలో ఎప్పటికీ రాజీపడదు" అని ఆయన అన్నారు.

"నక్సల్-మావోయిస్ట్ తీవ్రవాదం వెన్ను విరిచేయడం గత పదకొండు సంవత్సరాల కాలంలో జాతీయ భద్రతా రంగంలో భారత్ సాధించిన అత్యంత గొప్ప విజయం" అని ప్రధానమంత్రి ఉద్ఘాటించారు. 2014కి ముందు దేశంలో పరిస్థితి ఎలా ఉండేదో ఆయన గుర్తు చేసుకున్నారు. నక్సల్-మావోయిస్ట్ గ్రూపులు దేశం నడిబొడ్డున నుంచే తమ సొంత పాలనను నిర్వహించాయన్నారు. ఈ ప్రాంతాల్లో భారత రాజ్యాంగం అమలు కాలేదు... పోలీసు, పరిపాలనా వ్యవస్థలు పనిచేయలేకపోయాయి... నక్సల్స్ బహిరంగంగా ఆదేశాలు జారీ చేశారు.. రహదారుల నిర్మాణాలను అడ్డుకున్నారు... పాఠశాలలు, కళాశాలలు, ఆసుపత్రులపైనా బాంబు దాడులు చేశారు... అయినా నాటి పరిపాలన వారి ముందు నిస్సహాయంగా కనిపించిందని శ్రీ మోదీ వ్యాఖ్యానించారు.

"2014 తర్వాత మా ప్రభుత్వం నక్సల్-మావోయిస్ట్ తీవ్రవాదులపై నిర్ణయాత్మక దాడిని ప్రారంభించింది" అని శ్రీ మోదీ ఉద్ఘాటించారు. పట్టణ ప్రాంతాల్లో నివసించే నక్సల్స్ మద్దతుదారులు-అర్బన్ నక్సల్స్‌ను కూడా పూర్తిగా నిర్మూలించామని స్పష్టం చేశారు. సైద్ధాంతిక యుద్ధంలో విజయం సాధించామనీ... నక్సల్ బలంగా ఉన్న ప్రదేశాల్లో ప్రత్యక్ష ఘర్షణ ప్రారంభమైందని ఆయన తెలిపారు. దాని ఫలితాలు ఇప్పుడు మొత్తం దేశానికి కనిపిస్తున్నాయని పేర్కొన్నారు. 2014కి ముందు దేశంలోని దాదాపు 125 జిల్లాలు మావోయిస్టు తీవ్రవాదం ప్రభావంలో ఉండగా ఈ రోజు వాటి సంఖ్య 11కి తగ్గిందనీ... కేవలం మూడు జిల్లాల్లో మాత్రమే తీవ్రమైన నక్సల్ ప్రభావం ఉందని ప్రధానమంత్రి తెలిపారు. నక్సల్-మావోయిస్ట్ ముప్పుల నుంచి భారత్ పూర్తిగా విముక్తి పొందే వరకు ప్రభుత్వం ఈ యుద్ధం ఆపదని ఏక్తా నగర్ భూమి నుంచి... సర్దార్ పటేల్ సమక్షంలో... ప్రధానమంత్రి దేశానికి హామీ ఇచ్చారు.

దేశ ఐక్యత, అంతర్గత భద్రత ప్రస్తుతం చొరబాటుదారుల నుంచి తీవ్ర ముప్పును ఎదుర్కొంటున్నాయని ప్రధానమంత్రి తెలిపారు. దశాబ్దాలుగా విదేశీ చొరబాటుదారులు మన దేశంలోకి ప్రవేశించి... మన పౌరులకు ఉద్దేశించిన వనరులను స్వాధీనం చేసుకున్నారని, జనాభా సమతుల్యతను దెబ్బతీశారని, జాతీయ ఐక్యతను ప్రమాదంలో పడేశారని ఆయన వ్యాఖ్యానించారు. ఈ తీవ్రమైన సమస్యను పట్టించుకోకుండా గత ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహించాయని ఆయన విమర్శించారు. ఓటు బ్యాంకు రాజకీయాల కోసం జాతీయ భద్రత విషయంలో మునుపటి ప్రభుత్వాలు రాజీ పడ్డాయని శ్రీ మోదీ ఆరోపించారు. ఈ ప్రధాన ముప్పును నిర్ణయాత్మకంగా ఎదుర్కోవడానికి మొదటిసారిగా దేశం సంకల్పించిందని ఆయన ధ్రువీకరించారు. ఈ సవాలును పరిష్కరించడానికి ఎర్రకోట నుంచి డెమోగ్రఫీ మిషన్‌ను ప్రకటించిన విషయాన్నీ ఆయన గుర్తు చేశారు. ఈ సమస్యను తీవ్రంగా లేవనెత్తుతున్నప్పటికీ... కొంతమంది వ్యక్తులు జాతీయ సంక్షేమం కంటే వ్యక్తిగత ప్రయోజనాలకు ప్రాధాన్యమిస్తున్నారని ప్రధానమంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. చొరబాటుదారులకు హక్కులు కల్పించడానికి ఈ వ్యక్తులు రాజకీయ పోరాటాల్లో నిమగ్నమై ఉన్నారనీ, దేశాన్ని విభజించే పరిణామాల పట్ల వారు ఉదాసీనంగా ఉన్నారని శ్రీ మోదీ పేర్కొన్నారు. దేశ భద్రత, గుర్తింపు ప్రమాదంలో పడితే... ప్రతి పౌరుడు ప్రమాదంలో పడతారని ఆయన హెచ్చరించారు. అందుకే దేశంలో నివసిస్తున్న ప్రతి చొరబాటుదారుడిని తరిమికొట్టాలనే సంకల్పాన్ని రాష్ట్రీయ ఏక్తా దివస్ రోజున యావత్ దేశం పునరుద్ఘాటించాలని ప్రధానమంత్రి పిలుపునిచ్చారు.

ప్రజాస్వామ్యంలో విభిన్న ఆలోచన దృక్పథాలను గౌరవించడం కూడా జాతీయ ఐక్యతలో భాగమేనని ప్రధానమంత్రి స్పష్టం చేశారు. భిన్నాభిప్రాయాలు ఆమోదయోగ్యమే అయినా, వ్యక్తిగత విభేదాలు ఉండరాదని శ్రీ మోదీ స్పష్టం చేశారు. స్వాతంత్ర్యం వచ్చాక దేశాన్ని నడిపించే బాధ్యత స్వీకరించిన వారు, 'భారత ప్రజలమైన మేము' అనే రాజ్యాంగ వీరిక స్ఫూర్తిని బలహీనపరచే ప్రయత్నం చేశారని ఆయన ఆరోపించారు. విభిన్న భావజాలాలు గల వ్యక్తులు, సంస్థలను చిన్నచూపు చూస్తూ రాజకీయ అంటరానితనాన్ని సంస్థాగతం చేశారని వ్యాఖ్యానించారు. ఈ మేరకు గత ప్రభుత్వాలు సర్దార్ పటేల్‌ను, ఆయన వారసత్వాన్ని తక్కువ చేశాయని, బాబా సాహెబ్ అంబేద్కర్ భావజాలాన్ని ఆయన జీవితకాలంలోనే కాకుండా మరణానంతరం కూడా అణగదొక్కాయని పేర్కొన్నారు. డాక్టర్ రామ్ మనోహర్ లోహియా, జయప్రకాష్ నారాయణ్ వంటి నాయకుల విషయంలోనూ అదే తరహాలో వ్యవహరించాయని చెప్పారు. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) ఈ ఏడాది 100 ఏళ్లు పూర్తి చేసుకోవడాన్ని ప్రస్తావిస్తూ- ఈ శతాబ్ద కాలంలో ఆ సంస్థ ఎన్నో దాడులు, కుట్రలను ఎదుర్కొన్నదని శ్రీ మోదీ గుర్తుచేశారు. ఒక పార్టీ, ఓ కుటుంబానికి వెలుపల భిన్నమైన వ్యక్తులను, భావజాలాన్ని ఏకాకిని చేసే ఉద్దేశపూర్వక ప్రయత్నాలు లోగడ సాగాయని పేర్కొన్నారు.

దేశాన్ని విభజించే ఒకనాటి రాజకీయ అంటరానితనాన్ని అంతం చేయడంపై జాతి నేడు గర్విస్తున్నదని ప్రధానమంత్రి చెప్పారు. ఇందులో భాగంగా సర్దార్ పటేల్ గౌరవార్థం ఐక్యతా విగ్రహం నిర్మాణం, బాబా సాహెబ్ అంబేద్కర్ పేరును చిరస్మరణీయం చేస్తూ 'పంచతీర్థం' ఏర్పాటును ఆయన ప్రస్తావించారు. ఢిల్లీలోని బాబా సాహెబ్ నివాసంతోపాటు ఆయన సమాధి ప్రదేశం గత ప్రభుత్వ పాలనలో నిర్లక్ష్యానికి గురికాగా, ఇప్పుడు అదొక చరిత్రాత్మక స్మారక చిహ్నంగా మారిందని గుర్తుచేశారు. అలాగే గత ప్రభుత్వ కాలంలో ఒక మాజీ ప్రధానమంత్రికి మాత్రమే ప్రత్యేక మ్యూజియం ఉండేదని, తమ ప్రభుత్వం వచ్చాక మాజీ ప్రధానులందరి కృషిని గౌరవిస్తూ 'ప్రధానమంత్రి మ్యూజియం' ఏర్పాటు చేశామని తెలిపారు. బీహార్ ప్రజా నాయకుడు కర్పూరీ ఠాకూర్ సహా ఆజన్మాంతం ప్రస్తుత ప్రతిపక్ష పార్టీకి అంకితమైన శ్రీ ప్రణబ్ ముఖర్జీని కూడా దేశ అత్యున్నత పౌర పురస్కారం 'భారతరత్న'తో సత్కరించామని తెలిపారు. ములాయం సింగ్ యాదవ్ వంటి భిన్న భావజాలంగల నాయకులను కూడా 'పద్మ' పురస్కారంతో గౌరవించామని చెప్పారు. రాజకీయ విభేదాలకు అతీతంగా ఎదగడం, జాతీయ ఐక్యతా స్ఫూర్తిని బలోపేతం చేయడం లక్ష్యంగా ఇటువంటి నిర్ణయాలు తీసుకున్నామని ప్రధానమంత్రి స్పష్టం చేశారు. ఆపరేషన్ సిందూర్ అనంతరం భారత బహుళ పార్టీ బృందాన్ని విదేశాలకు పంపడంలోనూ ఈ సార్వజనీన విధానాన్నే అనుసరించామని తెలిపారు.

"రాజకీయ లబ్ధి కోసం జాతీయ ఐక్యతపై దాడిచేసే మనస్తత్వం వలసవాద ధోరణికి ప్రతిబింబం" అని ప్రధానమంత్రి వ్యాఖ్యానించారు. ప్రస్తుత ప్రతిపక్ష పార్టీ ఆనాడు బ్రిటిష్ వారి నుంచి అధికారంతోపాటు పార్టీ నిర్మాణాన్ని, అణచివేత వైఖరిని కూడా పుణికి పుచ్చుకున్నదని ఆరోపించారు. మన జాతీయ గీతం 'వందేమాతరం' త్వరలో 150 ఏళ్లు పూర్తి చేసుకోనున్నదని శ్రీ మోదీ గుర్తుచేశారు. బ్రిటిష్ పాలకులు 1905లో బెంగాల్‌ను విభజించిన సందర్భంగా 'వందేమాతరం' నినాదం ప్రతి భారతీయుడికీ ఒక సమష్టి ప్రతిఘటన స్వరంగా రూపుదిద్దుకున్నదని చెప్పారు. అలాగే ఐక్యత, సంఘీభావాలకు ఒక సంకేతంగా మారిందని గుర్తుచేశారు. దీంతో 'వందేమాతరం' అని నినదించడాన్ని బ్రిటిష్ సర్కారు నిషేధించడానికి యత్నించినా, భంగపాటు తప్పలేదని వివరించారు. అయితే, పరాయి పాలకులు చేయలేని ఈ పని, గత ప్రభుత్వం చేసిందని ప్రధానమంత్రి విచారం వ్యక్తం చేశారు. మత ప్రాతిపదికన వందేమాతరంలోని ఒక భాగాన్ని దేశీయ పాలకులు తొలగించారని పేర్కొన్నారు. తద్వారా సమాజాన్ని చీల్చి, వలసవాద భావనను కొనసాగించారని ఆరోపించారు. ప్రస్తుత ప్రతిపక్ష పార్టీ వందేమాతరం గీతాన్ని ముక్కలు చేయాలని నిర్ణయించుకున్న రోజునే, దేశ విభజనకు పునాది వేసిందని ప్రధానమంత్రి నిర్ద్వంద్వంగా ప్రకటించారు. ఆనాడు వారు ఈ ఘోర తప్పిదానికి పాల్పడి ఉండకపోతే నేటి భారత్ స్వరూపం విభిన్నంగా ఉండేదని విమర్శించారు.

నాడు అధికారం చలాయించిన వారి వైఖరి ఫలితంగా దేశం దశాబ్దాల నుంచీ వలసరాజ్య చిహ్నాలను కొనసాగిస్తూ వచ్చిందని శ్రీ మోదీ పేర్కొన్నారు. తమ ప్రభుత్వం పాలన పగ్గాలు చేపట్టిన తర్వాతే భారత నావికాదళ పతాకంలో వలస పాలన చిహ్నాన్ని తొలగించిందని ఆయన గుర్తుచేశారు. ఈ ప్రగతిశీల మార్పులో భాగంగానే 'రాజ్‌పథ్' పేరును 'కర్తవ్య పథ్'గా మార్చామని తెలిపారు. స్వాతంత్ర్య వీరుల త్యాగాలకు నిలయమైన అండమాన్‌లోని సెల్యులార్ జైలుకు మొరార్జీ దేశాయ్ ప్రభుత్వ హయాంలో జాతీయ స్మారక చిహ్నం హోదా ప్రకటించినట్లు ప్రధానమంత్రి గుర్తుచేశారు. అయినా, ఇటీవలిదాకా అండమాన్‌లోని అనేక దీవులకు బ్రిటిష్ వ్యక్తుల పేర్లు కొనసాగాయని ఆయన పేర్కొన్నారు. వీటికి ఇప్పుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ గౌరవార్థం పేరు మార్చడమే కాకుండా అనేక దీవులకు పరమ వీర చక్ర అవార్డు గ్రహీతల పేరు పెట్టామని చెప్పారు. అలాగే న్యూఢిల్లీలోని ఇండియా గేట్ వద్ద నేతాజీ విగ్రహాన్ని ఆవిష్కరించామని తెలిపారు.

మునుపటి పాలకుల వలసవాద వైఖరి వల్ల దేశం కోసం అమరులైన వీర సైనికులకూ సముచిత గౌరవం దక్కలేదని ప్రధానమంత్రి వ్యాఖ్యానించారు. అందుకే, తాము జాతీయ యుద్ధ స్మారకం నిర్మించి, వారి జ్ఞాపకాలను చిరస్మరణీయం చేశామని ఆయన వివరించారు. దేశ అంతర్గత భద్రతకు ముప్పు లేకుండా చూడటంలో పోలీసు, బీఎస్ఎఫ్, ఐటీబీపీ, సీఐఎస్ఎఫ్, సీఆర్‌పీఎఫ్ సహా ఇతర పారామిలిటరీ దళాల సభ్యులు సహా 36,000 మంది సిబ్బంది ఆత్మార్పణం చేశారని గుర్తుచేశారు. వారి అసమాన సాహసానికి, త్యాగానికి చాలాకాలం తగిన గుర్తింపు దక్కలేదని పేర్కొన్నారు. అటువంటి అమరవీరులను గౌరవిస్తూ 'పోలీసు స్మారక చిహ్నం' నిర్మించింది తమ ప్రభుత్వమేనని శ్రీ మోదీ స్పష్టం చేశారు. "దేశం నేడు వలసవాద ఆలోచన ధోరణికి స్వస్తి చెబుతూ ఆనాటి ప్రతి చిహ్నాన్నీ తొలగించి, దేశం కోసం త్యాగం చేసిన వీరులను గౌరవించడం ద్వారా 'దేశమే ప్రధానం' అనే స్ఫూర్తిని బలోపేతం చేస్తోంది" అని శ్రీ మోదీ వ్యాఖ్యానించారు.

ఒక దేశం, సమాజం మనుగడకు ఐక్యతే పునాది అని ప్రధానమంత్రి స్పష్టం చేశారు. సమాజం ఐక్యంగా ఉన్నంత వరకూ దేశ సమగ్రత సురక్షితంగా ఉంటుందని పేర్కొన్నారు. కాబట్టి, జాతీయ ఐక్యతను విచ్ఛిన్నం చేసే ప్రతి కుట్రను భగ్నం చేస్తేనే వికసిత భారత్ లక్ష్యం సాధించగలమని సూచించారు. తదనుగుణంగా ప్రతి రంగంలోనూ జాతీయ ఐక్యత సాధన కోసం చురుగ్గా కృషి చేస్తున్నామని పేర్కొన్నారు.

దేశ ఐక్యత ప్రధానంగా నాలుగు మూల స్తంభాలపై ఆధారపడి ఉందని ప్రధానమంత్రి వివరించారు. వీటిలో మొదటిది సాంస్కృతిక ఐక్యత కాగా, రాజకీయ స్థితుగతులతో నిమిత్తం లేకుండా అనాదిగా భారతీయ సంస్కృతి దేశాన్ని ఏకీకృత వ్యవస్థగా నిత్య చైతన్యంతో నడిపిందని ఆయన వ్యాఖ్యానించారు. మొత్తం 12 జ్యోతిర్లింగాలు, 7 పవిత్ర నగరాలు, 4 పుణ్యక్షేత్రాలు, 50కి పైగా శక్తిపీఠాలు, యాత్రాస్థలాల సంప్రదాయం భారత్‌ను నిత్యచైతన్య, సజీవ శక్తిగా నిలిపినట్లు ఆయన వివరించారు. ఈ సంప్రదాయాన్ని తాము సౌరాష్ట్ర-తమిళ సంగమం, కాశీ-తమిళ సంగమం వంటి కార్యక్రమాల ద్వారా మరింత ముందుకు తీసుకెళ్తున్నామని ఆయన పేర్కొన్నారు. భారతీయ విశిష్ట యోగ శాస్త్రం నేడు అంతర్జాతీయ యోగా దినోత్సవం ద్వారా ప్రపంచంలో సరికొత్త గుర్తింపును పొందిందని, దేశదేశాల మానవాళిని అనుసంధానించే సూత్రంగా యోగా రూపొందిందని ఆయన అన్నారు.

రెండో మూలస్తంభం 'భాషా ఐక్యత' గురించి వివరిస్తూ- దేశంలోని వందలాది భాషలు, మాండలికాలు మన సార్వత్రిక, సృజనాత్మక ఆలోచన ధోరణిని ప్రతిబింబిస్తాయని శ్రీ మోదీ పేర్కొన్నారు. దేశంలోని ఏ సమాజం, పాలకమండలి లేదా వర్గం భాషను ఎన్నడూ ఆయుధంగా ప్రయోగించలేదని, ఒక భాషను ఇతరులపై రుద్దడానికి యత్నించలేదని ఆయన స్పష్టం చేశారు. అందుకే, భాషా వైవిధ్యం పరంగా భారత్ అత్యంత సుసంపన్న దేశాల్లో ఒకటిగా పరిగణనలో ఉందని తెలిపారు. భారతీయ భాషలను దేశ గుర్తింపును బలోపేతం చేసే సప్త సంగీత స్వరాలతో పోల్చారు. ప్రతి భాషను జాతీయ భాషగానే చూస్తామంటూ- ప్రపంచ ప్రాచీన భాషలలో ఒకటైన తమిళంతోపాటు సంస్కృతాన్ని కూడా జ్ఞాననిధి భాండాగారంగా ఆయన సగర్వంగా ప్రకటించారు. ప్రతి భారతీయ భాషకూ తనదైన విశిష్ట సాహిత్య-సాంస్కృతిక సంపద ఉందని, ప్రభుత్వం వీటన్నింటినీ చురుగ్గా ప్రోత్సహిస్తున్నదని పేర్కొన్నారు. దేశంలోని బాలలు మాతృభాషలో చదువుకుంటూ వృద్ధిలోకి రావాలని, పౌరులు కూడా ఇతర భారతీయ భాషలను గౌరవిస్తూ, నేర్చుకోవడానికి యత్నించాలని శ్రీ మోదీ ఆకాంక్షించారు. భాషలు ఐక్యతకు సూత్రాలుగా మారాలని, ఇది ఒక రోజుతో పూర్తయ్యే కృషి కాదని పేర్కొంటూ ఇందుకు నిరంతర సమష్టి ప్రయత్నాలు అవశ్యమని స్పష్టం చేశారు.

మూడో మూలస్తంభమైన 'వివక్షరహిత అభివృద్ధి' గురించి మాట్లాడుతూ- సామాజిక చట్రానికి పేదరికం, అసమానతలు అతిపెద్ద దౌర్బల్యాలని శ్రీ మోదీ పేర్కొన్నారు. దేశ ప్రత్యర్థులు తరచూ వీటిని తమ ఆయుధాలుగా వాడుకుంటున్నారని ఆయన స్పష్టం చేశారు. అందుకే, పేదరిక నిర్మూలన దిశగా దీర్ఘకాలిక ప్రణాళిక అవసరమని సర్దార్ పటేల్ గట్టిగా చెప్పారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా- 'మనకు పదేళ్లు ముందుగానే స్వాతంత్ర్యం సిద్ధించి ఉంటే 1947 నాటికి దేశం ఆహార కొరత సంక్షోభాన్ని అధిగమించి ఉండేది'' అని సర్దార్ పటేల్ వ్యాఖ్యానించడాన్ని ప్రధానమంత్రి ఉటంకించారు. ఆనాడు రాజ సంస్థానాలను విలీనం చేయడంలో విజయం సాధించిన తరహాలోనే ఆహార కొరతను కూడా అంతే దృఢ సంకల్పంతో పరిష్కరించి ఉండేవాడినని సర్దార్ పటేల్ విశ్వసించినట్లు పేర్కొన్నారు. సర్దార్ పటేల్ సంకల్పం అంత పటిష్ఠమైనదని, నేటి ప్రధాన సమస్యల పరిష్కారానికీ అదే స్ఫూర్తి అవశ్యమని శ్రీ మోదీ వ్యాఖ్యానించారు. ఆయన కాలంలో తీరని ఆకాంక్షలను నెరవేర్చేందుకు నేడు ప్రభుత్వం కృషి చేస్తుండటం తమకు గర్వకారణమని హర్షం వ్యక్తం చేశారు. గత దశాబ్ద కాలంలో 25 కోట్ల మంది ప్రజలు పేదరిక విముక్తులయ్యారని, లక్షలాది పేద కుటుంబాలకు సొంతింటి కల నెరవేరుతున్నదని, ఇంటింటికీ సురక్షిత తాగునీటి సరఫరాతోపాటు ఉచిత ఆరోగ్య సంరక్షణ సేవలు అందుతున్నాయని చెప్పారు. ప్రతి పౌరుడికీ గౌరవప్రద జీవన స్థితిగతులు కల్పించడమన్నది తమ దార్శనికత మాత్రమేగాక లక్ష్యం కూడానని ఆయన స్పష్టం చేశారు. ఆ మేరకు వివక్ష, అవినీతికి తావులేని విధానాలు జాతీయ ఐక్యతను బలోపేతం చేస్తున్నాయని చెప్పారు.

జాతీయ ఐక్యతకు నాలుగో మూలస్తంభం- అనుసంధానం ద్వారా ప్రజల మధ్య హృదయగత అనుబంధం ఏర్పరచడమేనని ప్రధానమంత్రి పేర్కొన్నారు. ఈ మేరకు దేశవ్యాప్తంగా రికార్డు స్థాయిలో 'హైవే, ఎక్స్‌ప్రెస్ వే'లు నిర్మితమవుతున్నాయని శ్రీ మోదీ చెప్పారు. అలాగే వందే భారత్, నమో భారత్ వంటి రైళ్లతో భారతీయ రైల్వేల్లో పరిణామశీల మార్పులు వచ్చాయన్నారు. చిన్న నగరాలకూ నేడు విమానాశ్రయం అందుబాటులోకి వస్తున్నదని పేర్కొన్నారు. ఈ ఆధునిక మౌలిక సదుపాయాలు దేశంపై ప్రపంచ దృక్కోణాన్ని మార్చడమేగాక ఉత్తర, దక్షిణ, తూర్పు, పశ్చిమ ప్రాంతాలకు వారధిగా నిలిచి, దూరాన్ని తగ్గించాయని ప్రధానమంత్రి స్పష్టం చేశారు. పర్యాటకం, వ్యాపారం కోసం ప్రజలు ఇవాళ రాష్ట్రాల మధ్య సులువుగా ప్రయాణిస్తున్నారని గుర్తుచేశారు. ప్రజల మధ్య అనుసంధానం, సాంస్కృతిక ఆదానప్రదాన సవశకాన్ని ఈ పరిణామాలు సూచిస్తున్నాయని చెప్పారు. దీంతో జాతీయ ఐక్యత బలం పుంజుకోవడమేగాక డిజిటల్ అనుసంధానంతో ప్రజల మధ్య అనుబంధం మరింత బలపడుతోందని తెలిపారు.

దేశ సేవలోనే తనకు అత్యంత ఆనందం కలిగిస్తుందన్న సర్దార్ పటేల్ వ్యాఖ్యను ఉటంకిస్తూ- ఈ భావనను ప్రతి పౌరుడూ తప్పక అనుసరించాలని ప్రధానమంత్రి పిలుపునిచ్చారు. దేశం కోసం శ్రమించడాన్ని మించిన సంతోషం మరొకటి ఉండదని, భరతమాతను ఆరాధించడం ప్రతి భారతీయుడి భక్తికి అత్యున్నత నిదర్శనమని ఆయన స్పష్టం చేశారు. దేశంలోని 140 కోట్ల మంది పౌరులు ఏకమై ముందడుగు వేస్తే, పర్వతాలు కూడా పక్కకు తొలగి, దారి ఇస్తాయన్నారు. వారంతా ఒక్కటై గళమెత్తితే దేశం సాధించిన విజయాన్ని ఎలుగెత్తి చాటినట్లు కాగలదని శ్రీ మోదీ వ్యాఖ్యానించారు. దేశ ఐక్యతను ఒక పవిత్ర సంకల్పంగా స్వీకరించి అవిభక్త, అవిచ్ఛిన్న శక్తితో నిలవాలని ఆయన పౌరులకు సూచించారు. సర్దార్ పటేల్‌కు మనమివ్వగల నిజమైన నివాళి ఇదేనని స్పష్టం చేశారు. యావద్దేశం సమష్టిగా 'ఒకే భారత్ - శ్రేష్ఠ భారత్' సంకల్పాన్ని బలోపేతం చేస్తూ, వికసిత-స్వయంసమృద్ధ దేశంగా రూపొందాలన్న భారత్ ఆకాంక్షను నెరవేర్చగలదని ప్రగాఢ విశ్వాసం ప్రకటిస్తూ ప్రధానమంత్రి తన ప్రసంగం ముగించారు. ఈ స్ఫూర్తితో మరోసారి సర్దార్ పటేల్ పాదాల వద్ద ఆయన నివాళి అర్పించారు.

జాతీయ ఐక్యత దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వేడుకలలో సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్‌కు ప్రధానమంత్రి పుష్పాంజలి ఘటించారు. అనంతరం ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తూ ఐక్యతా దినోత్సవ ప్రతిజ్ఞ చేయించడంతోపాటు

12 అంశాలతో కూడిన డిమాండ్లతో చలో ఢిల్లీ : ర్యాకం శ్రీరాములు

మెదక్, నవంబర్ 1:రాజ్యాంగ హక్కుల సాధన కోసం నవంబర్ 26న హలో మాల-చలో ఢిల్లీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జాతీయ

రాష్ట్రీయ ఏక్తా దివస్ - 2025 సందర్భంగా న్యూ ఢిల్లీలో 'ఐక్యతా పరుగు'ను ప్రారంభించిన కేంద్ర హోం, సహకార మంత్రి శ్రీ అమిత్ షా

న్యూఢిల్లీ, నవంబర్ 1:రాష్ట్రీయ ఏక్తా దివస్ - 2025 సందర్భంగా కేంద్ర హోం, సహకార శాఖా మంత్రి శ్రీ అమిత్ షా ఈ రోజు న్యూ ఢిల్లీలో 'ఐక్యతా పరుగు (రన్ ఫర్ యూనిటీ)'ను ప్రారంభించారు. కేంద్ర హోం మంత్రి శ్రీ అమిత్ షా ప్రజలతో ఐక్యతా ప్రతిజ్ఞ కూడా చేయించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రులు శ్రీ మనోహర్ లాల్, డాక్టర్ మాన్సుఖ్ మాండవీయ, ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ శ్రీ వి.కె. సక్సేనా, ఢిల్లీ ముఖ్యమంత్రి శ్రీమతి రేఖా గుప్త, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి శ్రీ బండి సంజయ్ కుమార్, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

కేంద్ర హోం, సహకార శాఖా మంత్రి శ్రీ అమిత్ షా మాట్లాడుతూ.. ఈ రోజు మనందరికీ ఎంతో ప్రత్యేకమైనదన్నారు. 2014 నుంచి ఏటా అక్టోబరు 31న సర్దార్ పటేల్ గౌరవార్థం 'ఐక్యతా పరుగు (రన్ ఫర్ యూనిటీ)'ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ రోజు సర్దార్ పటేల్ 150వ జయంతి దినోత్సవమని, దీనిని దృష్టిలో ఉంచుకుని దేశవ్యాప్తంగా ప్రత్యేక కార్యక్రమంగా ఉత్సవ నిర్వహణకు ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ నిర్ణయించారని ఆయన అన్నారు.

బ్రిటిష్ పాలనలో స్వాతంత్ర్యోద్యమంలోనూ, స్వతంత్ర భారత ప్రస్తుత చిత్రపటానికి రూపునివ్వడంలోనూ సర్దార్ పటేల్ అత్యంత కీలక పాత్ర పోషించారని శ్రీ అమిత్ షా అన్నారు. బారిస్టరుగా తన వృత్తి జీవనాన్ని వదిలి మహాత్మా గాంధీ పిలుపు మేరకు సర్దార్ పటేల్ స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్నారని గుర్తుచేశారు. రైతులకు జరిగిన అన్యాయాన్ని ఎదిరిస్తూ ప్రారంభించిన 1928 నాటి బార్డోలీ సత్యాగ్రహంలో సర్దార్ పటేల్ నాయకత్వ లక్షణాలు స్పష్టంగా వెల్లడయ్యాయని శ్రీ అమిత్ షా పేర్కొన్నారు. సర్దార్ పటేల్ నాయకత్వంలో రైతులు ఉద్యమాన్ని ప్రారంభించారనీ.. ఇది ఓ చిన్న పట్టణంలో మొదలై అనతికాలంలోనే దేశవ్యాప్త రైతు ఉద్యమంగా విస్తరించి, బ్రిటీష్ వారు తలొగ్గి రైతుల డిమాండ్లను అంగీకరించేలా చేసిందని శ్రీ అమిత్ షా చెప్పారు. ఈ ఉద్యమం తర్వాతే మహాత్మా గాంధీ వల్లభ్‌భాయ్ పటేల్‌కు 'సర్దార్' బిరుదునిచ్చారని, అప్పటి నుంచి ఆయనను సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్‌గా పిలుస్తున్నారని ఆయన తెలిపారు.

స్వాతంత్ర్యానంతరం బ్రిటీష్ వారు దేశాన్ని 562 సంస్థానాలుగా విభజించారనీ.. ఇన్ని రాష్ట్రాలుగా విడిపోయిన దేశం సమైక్య భారతంగా ఎలా మారుతుందో అందరూ ఆందోళన చెందుతున్నారని కేంద్ర హోం మంత్రి అన్నారు. సర్దార్ పటేల్ అవిశ్రాంత కృషి, దృఢ సంకల్పం, రాజనీతిజ్ఞత ఫలితంగానే.. అనతికాలంలోనే మొత్తం 562 సంస్థానాలూ ఏకీకృతమయ్యాయని, ప్రస్తుత భారత చిత్రపటాన్ని రూపుదిద్ది మన దేశానికి పునాది వేశాయని శ్రీ అమిత్ షా అన్నారు. కథియావర్, భోపాల్, జునాగఢ్, జోధ్‌పూర్, ట్రావెన్‌కోర్, హైదరాబాద్ వంటి ప్రాంతాలు ప్రత్యేకంగా ఉండేందుకు అనేక ప్రయత్నాలు చేశాయనీ.. కానీ సర్దార్ పటేల్ దృఢ సంకల్పం, అలుపెరుగని కృషి వల్ల అవన్నీ కలిసి ఐక్య భారత్ ఏర్పాటైందని ఆయన అన్నారు. అదికరణ 370 కారణంగా భారత్‌లో కశ్మీర్ సంపూర్ణ విలీనమనే ఒక్క పని మాత్రం అసంపూర్ణంగా మిగిలిపోయిందన్న శ్రీ అమిత్ షా... ప్రధానమంత్రి మోదీ ఆ లక్ష్యాన్ని పూర్తిచేశారని, నిజమైన ఏకీకృత భారత్‌ను నేడు మనం సాధించామని అన్నారు.

స్వాతంత్ర్య దినోత్సవాన అందరూ జాతీయ జెండాను ఎగురవేయడంలో తలమునకలై ఉండగా.. సర్దార్ పటేల్ మాత్రం నావికాదళ యుద్ధనౌకను పర్యవేక్షిస్తూ ఉన్నారని శ్రీ అమిత్ షా చెప్పారు. లక్షద్వీప్‌పై నియంత్రణ ఎవరిదన్నది ఆ సమయంలో ప్రధాన అంశంగా ఉండేదన్నారు. వెంటనే అక్కడికి నావికాదళాన్ని పంపించి త్రివర్ణ పతాకాన్ని ఎగరేయడం ద్వారా.. లక్షద్వీప్ భారత్‌లో అంతర్భాగం కావడంలో సర్దార్ పటేల్ గణనీయమైన కృషి చేశారని ఆయన తెలిపారు.

ప్రస్తుత ప్రతిపక్ష నేతృత్వంలోని నాటి ప్రభుత్వాలు సర్దార్ పటేల్‌కు తగిన గౌరవాన్ని ఇవ్వలేదని, ఆయనకు భారతరత్న పురస్కారం లభించడానికి 41 ఏళ్లు పట్టిందని కేంద్ర హోం, సహకార శాఖ మంత్రి విమర్శించారు. సర్దార్ పటేల్ అపార కృషికి తగిన స్మారక చిహ్నాన్నీ ఎక్కడా నిర్మించబడలేదన్నారు. శ్రీ నరేంద్ర మోదీ గుజరాత్ ముఖ్యమంత్రి అయ్యాక.. ప్రపంచమంతా గుర్తించేలా కెవాడియా కాలనీలో సర్దార్ పటేల్ అద్భుత స్మారక నిర్మాణానికి సంకల్పించారని శ్రీ అమిత్ షా తెలిపారు. ఐక్యతా మూర్తి (స్టాచ్యూ ఆఫ్ యూనిటీ) ఆలోచనకు అప్పుడే వచ్చిందన్నారు. స్టాచ్యూ ఆఫ్ యూనిటీకి 2013 అక్టోబరు 31న శంకుస్థాపన చేశామని, 57 నెలల్లోనే 182 మీటర్ల ఎత్తయిన సర్దార్ పటేల్ విగ్రహ నిర్మాణం పూర్తయిందని శ్రీ అమిత్ షా చెప్పారు. నేడు ఆ విగ్రహం యావద్దేశానికీ ఐక్యతా చిహ్నంగా నిలుస్తోందన్నారు. సర్దార్ పటేల్ రైతు నాయకుడని, విగ్రహ నిర్మాణంలో ఉపయోగించిన దాదాపు 25,000 టన్నుల ఇనుమును రైతుల పనిముట్లను కరిగించడం ద్వారా సేకరించామని తెలిపారు. దాదాపు 25,000 టన్నుల ఇనుము, 90,000 క్యూబిక్ మీటర్ల కాంక్రీటు, 1,700 టన్నుల కంచును ఉపయోగించి నిర్మించిన ఈ భారీ విగ్రహాన్ని ఇప్పటివరకు దాదాపు 2.5 కోట్ల మంది సందర్శించారని చెప్పారు.

దేశ ఐక్యత, సమగ్రత, అంతర్గత భద్రత కోసం సర్దార్ పటేల్ చూపిన మార్గంలోనే నేడు భారత్ పురోగమిస్తోందని శ్రీ అమిత్ షా అన్నారు. ఈ రోజు ప్రధానమంత్రి శ్రీ మోదీ సమక్షంలో అన్ని రాష్ట్రాల పోలీసు బలగాలు, కేంద్ర సాయుధ పోలీసు బలగాలు (సీఏపీఎఫ్) కెవాడియాలో భారీ కవాతు ద్వారా సర్దార్ పటేల్‌కు నివాళి అర్పించాయని ఆయన పేర్కొన్నారు. 150వ జయంతి అనంతరం సర్దార్ పటేల్‌కు నివాళిగా ఏటా ఈ ఐక్యతా కవాతు (యూనిటీ పరేడ్)ను ఘనంగా నిర్వహించాలని హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ నిర్ణయించినట్టు ఆయన తెలిపారు. ఈ ఏడాది ఐక్యతా పరుగు (రన్ ఫర్ యూనిటీ), ప్రతిజ్ఞా స్వీకార వేడుకలను కూడా విశేష రీతిలో జరుపుకొంటున్నట్టు చెప్పారు. సర్దార్ పటేల్ భావాలను ప్రజల్లో, ముఖ్యంగా యువతలో వ్యాప్తి చేయడం లక్ష్యంగా.. కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు, ద్వారక నుంచి కామాఖ్య వరకు దేశవ్యాప్తంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించినట్టు శ్రీ అమిత్ షా తెలిపారు. దేశ ఐక్యత, సమగ్రతల పరిరక్షణ కోసం ప్రతిన బూనుతున్న యువతే భారత భవితకు నిర్మాతలని ఆయన పునరుద్ఘాటించారు.

భోగేశ్వర స్వామి ఆలయంలో కలెక్టర్ నాగరాణి పూజలు

భీమవరం, నవంబర్ 1: కార్తీక మాసం సందర్భంగా శైవాలయాలలో భక్తులకు ఇబ్బంది లేకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. శనివారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి భీమవరంలోని భోగేశ్వర స్వామి దేవాలయాన్ని సందర్శించి కార్తీక మాసం సందర్భంగా అత్యంత భక్తిశ్రద్ధలతో స్వామి వారికి జలాభిషేకాన్ని నిర్వహించారు.

అనంతరం ఆలయ పూజారులు కలెక్టర్ గోత్రనామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ, ప్రసాదాలను, ఆశీర్వచనాలను అందజేశారు. ఈ సందర్భంలో భీమవరం ఆర్డీవో కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, ఆలయ కమిటీ అధ్యక్షులు రావూరి బ్రహ్మాజీ, సెక్రెటరీ దారపురెడ్డి త్రివిక్రమ్, కోశాధికారి దంగుమళ్ళ సుబ్బారావు, తదితరులు ఉన్నారు.

ఛలో ఉస్మానియా యూనివర్సిటీని జయప్రదం చేయండి : డాక్టర్ శ్రీధర్ కుమార్ లోధ్

హనుమకొండ , నవంబర్ 1: తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా 12 విశ్వవిద్యాలయాల్లో 1335 మంది కాంట్రాక్ట్ అధ్యాపకులందరికీ యూజీసీ 7వ వేతన ఒప్పందం ప్రకారం ఇంక్రిమెంట్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈనెల 4న ఉస్మానియా యూనివర్సిటీలో జరగబోయే ర్యాలీని జయప్రదం చేయాలని కాకతీయ యూనివర్సిటీ కాంట్రాక్ట్ అధ్యాపకుల సంఘం అధ్యక్షుడు డాక్టర్ శ్రీధర్ కుమార్ లోధ్ పిలుపునిచ్చారు.

యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజీలో కాకతీయ యూనివర్సిటీ కాంట్రాక్ట్ అధ్యాపకుల సంఘం ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు ఎన్నికల మేనిఫెస్టో ప్రకారం యూనివర్సిటీ కాంట్రాక్ట్ అధ్యాపకులు అందరినీ రెగ్యులర్ చేస్తామని ఈరోజు వరకు కూడా యూనివర్సిటీ కాంట్రాక్ట్ అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయలేదన్నారు.

వారికి వెంటనే ఉద్యోగ భద్రతతోపాటు యూజీసీ 7వ వేతనం ప్రకారం ఇంక్రిమెంట్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కేయూ కాంట్రాక్ట్ అధ్యాపకుల సంఘం నాయకులు దామెర భిక్షపతి, పుల్లా రమేష్, చందులాల్, సాయిచరణ్ , ప్రసాద్ పాల్గొన్నారు.

హిందీ, ఇంగ్లీష్ భాషలు పిల్లల నైపుణ్యాలను బలహీనపరుస్తున్నాయి : సిద్ధరామయ్య

న్యూఢిల్లీ, నవంబర్ 1:హిందీ భాష విషయంలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం, దక్షిణాది రాష్ట్రాల మధ్య వివాదం కొనసాగుతోన్న విషయం తెలిసిందే. ఈ వివాదం వేళ కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కీలక వ్యాఖ్యలు చేశారు. ఇంగ్లీష్ , హిందీ భాషలు దక్షిణాది రాష్ట్రాల్లో పిల్లల నైపుణ్యాలను బలహీన పరుస్తున్నాయన్నారు. ఈ మేరకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. కేంద్ర ప్రభుత్వం తమపై హిందీని బలవంతంగా రుద్దుతూ కన్నడ ను నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించారు. ఇంగ్లీష్, హిందీపై అతిగా ఆధారపడటం రాష్ట్రంలోని పిల్లల నైపుణ్యాలను బలహీనపరుస్తోందని వ్యాఖ్యానించారు. విద్యా సంస్థల్లో మాతృభాషను ప్రోత్సహించేలా కేంద్రం చట్టం తీసుకురావాలని ఈ సందర్భంగా సిద్ధరామయ్య డిమాండ్ చేశారు.

కాశీలో గంగాస్నానం చేశాక.. శాఖాహారినయ్యాను: ఉప రాష్ట్రపతి రాధాకృష్ణన్



వారణాసి, నవంబర్ 1: కాశీలో సత్రం ఓపెనింగ్ సందర్భంగా జరిగిన ఓ కార్యక్రమంలో ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ పాల్గొన్నారు. ఆ తర్వాత ఆయన మాట్లాడుతూ కాశీలో గంగా స్నానం చేసిన తర్వాత తాను పూర్తిగా శాఖాహారిగా మారినట్లు చెప్పారు. 25 ఏళ్ల క్రితం తాను మాంసాహారం సేవించేవాడినని, అయితే 25 ఏళ్ల క్రితం కాశీకి వెళ్లానని, అప్పుడు అక్కడి గంగా నదిలో స్నానం చేసిన తర్వాత తనలో మార్పు వచ్చిందని, ఆ తర్వాత తాను శాఖాహారిగా మారినట్లు రాధాకృష్ణన్ వెల్లడించారు. శ్రీ కాశీ నట్టుకొట్టై నగర సత్రం మేనేజింగ్ సొసైటీ వారణాసిలో కొత్తగా నిర్మించిన సత్రాన్ని ఆయన ప్రారంభించారు. ఆ తర్వాత కాశీ విశ్వనాథుడు, అన్నపూర్ణ మాతను దర్శనం చేసుకున్నారు. యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్.. ఉప రాష్ట్రపతిని సన్మానించారు.

కాశీ విశ్వేశ్వరుడికి ఉప రాష్ట్రపతి రాధాకృష్ణన్ ప్రత్యేక పూజలు చేశారు. ధర్మానికి తాత్కాలికంగా సంక్షోభం వస్తుందని, కానీ అది శాశ్వతం కాదు అని ఆయన అన్నారు. ఈ సత్రమే దీనికి నిదర్శనమన్నారు. 25 ఏళ్ల క్రితం తాను కాశీకి వచ్చినప్పుడు మాంసాహారం సేవించేవాడినని, కానీ గంగా నదిలో స్నానం చేసిన తర్వాత తన జీవితం మారిందని, అప్పుడు శాఖాహారం స్వీకరించినట్లు చెప్పారు. కాశీలో ఎన్నో మార్పులు వచ్చాయని, ఆ నాటి కాశీకి, ఇప్పటి కాశీకి చాలా తేడా ఉందన్నారు. ప్రధాని మోదీ, సీఎం యోగి వల్లే ఈ మార్పు సాధ్యమైందన్నారు. నాగరాతా కమ్యూనిటీ చేస్తున్న సేవల్ని ఆయన కొనియాడారు. తమిళ సంస్కృతిని వాళ్లు ప్రమోట్ చేస్తున్నట్లు మెచ్చుకున్నారు. సత్రం నిర్మాణం కోసం ఆ కమ్యూనిటీ సుమారు 60 కోట్లు విరాళం ఇచ్చినట్లు చెప్పారు.కాశీ తమిళ సంఘం ఏర్పాటుతో బంధం మరింత బలమైందని, తమిళనాడు నుంచి కాశీకి వచ్చే యాత్రికుల సౌకర్యార్థం 1863లో ఈ సంఘాన్ని ఏర్పాటు చేశారన్నారు. ఇప్పటికీ ఆ స్ఫూర్తి కొనసాగుతోందన్నారు. అన్నపూర్ణాదేవి విగ్రహాన్ని తీసుకురావడం, కాశీ-తమిళ సంఘం ఈవెంట్‌ను ఆర్గనైజ్ చేయడం మోదీ, ఆదిత్యనాథ్ వల్లే జరిగినట్లు చెప్పారు. కాశీకి మళ్లీ ఆధ్యాత్మిక పూర్వ వైభవం వచ్చిందన్నారు. వారణాసి ఆలయం నుంచి వందేళ్ల క్రితం అన్నపూర్ణాదేవి విగ్రహాన్ని చోరీ చేశారని, ఆ విగ్రహాన్ని 2021లో కెనడా మళ్లీ మనకు అప్పగించినట్లు గుర్తు చేశారు.

వ్యాన్‌ను ఢీకొట్టిన లారీ.. నలుగురు మృతి, 9 మందికి గాయాలు

రాజస్థాన్, నవంబర్ 1: రోడ్డు ప్రమాదం లో మహిళ సహా నలుగురు దుర్మరణం పాలయ్యారు. మరో తొమ్మిది మంది తీవ్రంగా గాయపడారు. అతివేగంగా వచ్చిన లారీ.. వ్యాన్‌ను ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగింది. రాజస్థాన్ లోని ఫలోడి-బికనీర్ జాతీయ రహదారిపై ఈ ప్రమాదం చోటుచేసుకుంది.

బాధితులంతా మధ్యప్రదేశ్‌కు చెందిన వలస కూలీలుగా పోలీసుల విచారణలో తేలింది. మధ్యప్రదేశ్ నుంచి ఏటా పత్తి తీయడం కోసం కూలీలు ఫలోడికి వస్తుంటారు. ఈ క్రమంలో ఈ ఏడాది కూడా పత్తి తీసేందుకు వస్తున్న కూలీల వాహనాన్ని లారీ ఢీకొట్టింది. ప్రమాదం జరిగిన సమయంలో వ్యాన్‌లో మొత్తం 16 మంది ప్రయాణికులు ఉన్నారు. ముగ్గురు మాత్రమే ఎలాంటి గాయాలు లేకుండా బయటపడ్డారు

పవన్ కల్యాణ్ ఆదేశాలు.. కాశీబుగ్గకు ఎమ్మెల్యేలు, జనసేన నాయకులు

శ్రీకాకుళం, నవంబర్ 1: శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గ శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో జరిగిన తొక్కిసలాటపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలను, క్షతగాత్రులను పరామర్శించేందుకు వెళ్లాలని జనసేన ఎమ్మెల్యేలు, పార్టీ నాయకులను ఆదేశించారు.

ఎమ్మెల్యేలు వంశీకృష్ణ శ్రీనివాస్, నిమ్మక జయకృష్ణ, లోకం నాగ మాధవిలు కాశీబుగ్గకు వెళ్లి మృతుల కుటుంబాలను పరామర్శించి ఓదార్చాలని పవన్ కల్యాణ్ సూచించారు. ఈ ఘటనకు గల కారణాలను పరిశీలించి పవన్ కల్యాణ్‌కు నివేదిక అందించనున్నారు. ఇప్పటికే పవన్ కల్యాణ్ ఆదేశాల మేరకు పార్టీ నేతలు పి. చంద్రమోహన్, కొరికాన రవికుమార్, దానేటి శ్రీధర్, గేదెల చైతన్య తదితరులు ఆ ప్రాంతానికి వెళ్లి బాధితులకు అవసరమైన సేవలు అందిస్తున్నారు.

కాశీబుగ్గ ఆలయంలో తొక్కిసలాట విషాదకరం: పవన్ కల్యాణ్

కాశీబుగ్గ తొక్కిసలాట ఘటన తీవ్రంగా కలచివేసిందని పవన్ కల్యాణ్ అన్నారు. కార్తీక ఏకాదశి సందర్భంగా ఆలయానికి భక్తుల తాకిడి ఎక్కువగా ఉన్న క్రమంలో తొక్కిసలాట కారణంగా తొమ్మిది మంది మృతి చెందారని తెలిసి ఆవేదనకు లోనయ్యానని తెలిపారు. ఈ విషాదకర ఘటనలో మృతి చెందినవారి ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అధికారులకు స్పష్టం చేశారు. సహాయక చర్యలు చేపట్టాలని జిల్లా అధికార యంత్రాంగానికి ప్రభుత్వం దిశానిర్దేశం చేసిందని అన్నారు. బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుందని అన్నారు. ప్రైవేట్ వ్యక్తుల నిర్వహణలో ఉన్న ఈ ఆలయంలో చోటు చేసుకున్న విషాదకర ఘటనపై విచారణ చేపడుతుందని తెలిపారు.

కార్తీక మాసంలో రాష్ట్రంలోని శైవ క్షేత్రాలతోపాటు, ప్రముఖ ఆలయాలకు భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుందని పవన్ కల్యాణ్ తెలిపారు. క్యూ లైన్ల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని దేవాదాయ శాఖ అధికారులకు సూచించారు. మహిళలు, చిన్న పిల్లలు, వృద్ధులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. ఆలయ ప్రాంగణాల్లో తగిన రక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుందని అంచనాకు వచ్చినప్పుడు పోలీసు బందోబస్తుతోపాటు, మెడికల్ క్యాంప్స్ ఏర్పాటు చేయాలన్నారు.

ఆధార్ వెరిఫికేషన్ పేరుతో మోసం

అమరావతి, నవంబర్ 1: ఏలూరు జిల్లాలో ఆధార్ వెరిఫికేషన్ పేరుతో మోసం చేసిన సైబర్ ముఠా పోలీసులకు చిక్కింది. కేసులో 11మంది సూత్ర, పాత్రధారులను అరెస్ట్ చేసినట్లు పోలీసులు తెలిపారు. నిందితుల్లో ముంబాయి, ఉత్తర్ ప్రదేశ్‌కు చెందినవారు ఉన్నట్లుగా ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ తెలిపారు. ఏలూరు ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ ఆధ్వర్యంలో 23మంది పలు టీములుగా విడిపోయి దర్యాప్తు జరపగా, వివిధ రాష్ట్రాలకు చెందిన సైబర్ నేరస్తులు పట్టుబడ్డారని తెలిపారు. ఈ సందర్భంగా ఈగల్ ఐజీ రవికృష్ణ మాట్లాడుతూ ఇటీవల వృద్ధులను లక్ష్యంగా చేసుకుని మోసాలకు పాల్పడుతున్నారని తెలిపారు.

డిజిటల్ స్కాం) ఎలా చేస్తారు.. ఏ విధంగా నమ్మిస్తారో తెలుసుకుని ఆశ్చర్యపోయామని, జార్ఖండ్ లో ఈ ముఠా కార్యకలాపాలు కీలకంగా ఉన్నాయని, ఫోన్స్, కంప్యూటర్ లోగిన్ అయ్యి, మన వివరాలు సేకరిస్తున్నారని తెలిపారు. అంతేకాకుండా మన ద్వారానే మన బ్యాంకు ఖాతాల వివరాలు తెలుసుకుంటూ డబ్బులు ఖాతా నుంచి కాజేస్తున్నారని హెచ్చరించారు. తాము అరెస్టు చేసిన వారిలో మహారాష్ట్ర కు చెందిన బ్యాంకు మేనేజర్, కానిస్టేబుల్ కూడా నిందితులుగా ఉన్నారని, దేశ వ్యాప్తంగా సైబర్ క్రైం చాలా విస్తరించి మోసాలు చేస్తున్నారని తెలిపారు.

వివిధ రాష్ట్రాల పోలీసులు టీంలు కూడా ఈ సైబర్ క్రైం ల పై దృష్టి పెట్టారన్నారు. ఈ ఒక్కకేసు ద్వారా 400 ఫిర్యాదు ల కు చెందిన కేసులను చేధించామని,150 బ్యాంకు ఖాతాలు, ఎ.టి.ఎం కార్డుల ను వారి నుంచి స్వాధీనం చేసుకున్నామని, 3.57 కోట్లు వారి ఖాతాల్లో ఫ్రీజ్ చేశామనీ, ఐదు బినామీ వాలెట్లు , 2.2 కోట్లు రెండు రోజుల్లో నిందితులు తరలించారని ఐజీ వివరించారు. ముఖ్యంగా ఉత్తరాంధ్ర ప్రజలు ఉద్యోగాల కోసం అన్వేషణ లో ఇలాంటి మోసాలకు ఎక్కువ మంది యువత బలైపోతున్నారనీ, లింక్ లు, ప్రకటనలు పై సందేహం ఉంటే 1930 కి కాల్ వివరాలు తెలుసుకోవాలని సూచించారు. ప్రజలంతా అప్రమత్తంగా ఉంటూ, మోసాల బారిన పడకుండా జాగ్రత్తలు వహించాలి ఆయన కోరారు.

ఇంద్రకీలాద్రిలో భవానీ మండల దీక్షలు ప్రారంభం

అమరావతి, నవంబర్ 1:విజయవాడలోని ఇంద్రకీలాద్రి దుర్గామల్లేశ్వరస్వామి దేవస్థానంలో శనివారం నుంచి భవాని మండల దీక్షలు భక్తిశ్రద్ధలతో ప్రారంభమయ్యాయి. కార్తీకమాసంలో కార్తీక పౌర్ణమి లేదా, ఉత్థాన ఏకాదశి రోజున దీక్షలు ప్రారంభమవుతాయని ఆలయ అర్చకులు వెల్లడించారు.

నవంబర్ 1 నుంచి 5 వ తేదీ వరకు మాలధారణలు జరుగుతాయని వెల్లడించారు. 5వ తేదీతో దీక్ష ధారణాలు సమాప్తి అవుతాయని, నవంబర్ 21 నుంచి 25 వరకు అర్ధమండల దీక్ష ప్రారంభమవుతుందని వివరించారు. డిసెంబర్ 4న కలశ జ్యోతి ఉత్సవం, డిసెంబర్ 15న భవాని దీక్ష విరమణలు పూర్తవుతాయని పేర్కొన్నారు.

దీక్ష విరమణలు చేసే ఐదు రోజుల పాటు దేశం నలుమూలల నుంచి భారీగా భక్తులు వచ్చే అవకాశముండడంతో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని ఆలయ ఈవో తెలిపారు.

డా॥ అంబల్ల జనార్ధన్ వజ్రోత్సవ అభినందన సమితి

ఆహ్వానం

డా॥ అంబల్ల జనార్ధన్ గారి వజ్రోత్సవం

శ్రీమతి అంబల్ల సువర్ణ-డా॥ అంబల్ల జనార్ధన్ గార్ల వివాహ స్వర్ణోత్సవం మరియు

డా॥ అంబల్ల జనార్ధన్‌గారి కథానికా సంపుటి

"ప్రాణధార"

మరియు

"వజ్రోత్సవ అభినందన సంచిక"

ఆవిష్కరణ

సభాధ్యక్షులు "ప్రాణధార" కథా సంపుటి ఆవిష్కర్త : శ్రీ బైస దేవదాసు, సంపాదకులు: నేటినిజం దినపత్రిక

గౌరవ అతిథి అభినందన సంచిక ఆవిష్కర్త : ఆచార్య డా॥టి.గౌరీశంకర్, అధ్యక్షులు:అం.జి.వజ్రోత్సవ అభినందన సమితి

విశిష్ట అతిథి : శ్రీ రఘుశ్రీ, కార్యదర్శి: అం.జి.వజ్రోత్సవ అభినందన సమితి.

ఆత్మీయ అతిథి : శ్రీ పి. చంద్రశేఖర ఆజాద్, ప్రముఖ రచయిత, కవి.

ఆత్మీయ అతిథి : శ్రీ ఎం.వి. రామిరెడ్డి, ప్రముఖ రచయిత, కవి, అధ్యక్షులు:రాంకీ ఫౌండేషన్

ఆత్మీయ అతిథి : శ్రీవి.పి.చందన్‌రావు ప్రముఖ కవి,వ్యాఖ్యాత

తేది: 09-11-2025, ఆదివారం, ఉ॥ 11.00 గంటలకు

వేదిక: శ్రీ రాజ రాజేశ్వర-శ్రీ వేంకటేశ్వర మందిర ప్రాంగణ,ధర్మోరా గ్రామం, మోర్తాడ్ మండలం, నిజామాబాద్ జిల్లా, తెలంగాణ రాష్ట్రం.

Dharmora on Google Maps
https//maps.app.goo.gl/ZeMkXAKNFyTKWKnzb
ధర్మోరా గ్రామం, హైద్రాబాద్ నుండి దాదాపు 200 కి.మీ.
నిజామాబాద్ నుండి 45 కి.మీ,
ఆర్మూర్ నుండి దాదాపు ఇరవై కిలోమీటర్ల దూరంలో ఉంటుంది.
ముందస్తు సూచన ఇచ్చినచో ఆర్మూర్ నుండి తేది 09-11-2025న ఉ॥10 గంటలకు ఒక కారు, 10-45 గంటలకు ఒక కారు ఏర్పాటు చేయగలము.

ముఖ్య గమనిక: దయచేసి కానుకలు, శాలువాలు, పుష్పగుచ్ఛాలు తేవద్దు. వాటి కంటే సభా ప్రాంగణంలో ఉంచిన డా॥అంబల్ల జనార్ధన్ గారు రచించిన కథల పుస్తకాలు రాయితీ ధరపై కొని, చదివి, స్పందిస్తే మాకు సంతోషం.

-డా॥ అంబల్ల జనార్ధన్ వజ్రోత్సవ అభినందన సమితి.

అక్టోబర్ నెలలో రికార్డు స్థాయిలో జీఎస్టీ వసూళ్లు

న్యూ డిల్లీ నవంబర్ 1 (ఎక్స్ ప్రెస్ న్యూస్);అక్టోబర్ మాసంలో జీఎస్టీ వసూళ్లు రికార్డు స్థాయిలో నమోదయ్యాయి. దాదాపు రూ.1.95లక్షల కోట్లు జీఎస్టీ వసూళ్లయ్యాయి. గతేడాది ఇదే నెలతో పోలిస్తే 4.6శాతం పెరిగాయి. 2024 అక్టోబర్ మాసంలో జీఎస్టీ వసూళ్లు రూ.1.87లక్షలుగా ఉన్నాయి. సెంట్రల్ జీఎస్టీ (అఊూ), స్టేట్ జీఎస్టీ (రాఊూ), ఇంటిగ్రేటెడ్ ఉ ూ (ఎఊూ) అన్నీ అక్టోబర్ నెలలో వృద్ధిని నమోదు చేయగా.. సెస్ వసూళ్లు మాత్రం తగ్గాయి. 2025-26 ఆర్థిక సంవత్సరం మొదటి ఏడు నెలల్లో (ఏప్రిల్-అక్టోబర్) మొత్తం జీఎస్టీ వసూళ్లు 9 శాతం వృద్ధిని నమోదు చేశాయి. 2017లో జీఎస్టీని అమలు చేసినప్పటి నుంచి ఇదే అత్యధికం.భారత జీఎస్టీ వ్యవస్థ 2024-25లో రూ.22.08 లక్షల కోట్ల రికార్డు స్థాయి వసూళ్లతో మైలురాయిని సాధించింది.

ఇదిలా ఉండగా.. అక్టోబర్ నెలలో జీఎస్టీ రూ.1.87 లక్షల కోట్లు వసూలు జరిగాయి. ఆ మొత్తం 1.96 లక్షల కోట్లకు చేరింది. ఈ ఏడాది ఆగస్టులో ఈ మొత్తం రూ.1.86 లక్షలు కోట్లు వసూలవగా.. సెప్టెంబర్‌లో 1.89 లక్షలు కోట్లుగా నమోదైందని కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ గణాంకాలు తెలిపాయి. గతేడాదితో పోల్చినప్పుడు 4.6 శాతం వృద్ధి నమోదైంది. అయితే, గడిచిన నెలలతో పోల్చి చూస్తే సగటున 9 శాతం వృద్ధి కంటే తక్కువ నమోదైంది. అక్టోబర్ జీఎస్టీ వసూళ్లలో రూ.1.45 లక్షల కోట్లు దేశీయ వినియోగం నుంచి.. దిగుమతులపై సుంకాల ద్వారా రూ.50,884 కోట్లు వచ్చాయి. జీఎస్టీ రిఫండ్స్ రూ.26,934 కోట్లు మినహాయిస్తే.. నికర జీఎస్టీ వసూళ్లు రూ.1.69 లక్షల కోట్లుగా నమోదయ్యాయని కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ పేర్కొంది.ఇదిలా ఉండగా.. దసరా సమయంలో కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ సంస్కరణలు అమలులోకి తీసుకువచ్చిన విషయం తెలిసిందే. చాలా వస్తువులపై కేంద్రం జీఎస్టీని తగ్గించింది. దాంతో దసరా నవరాత్రి, దీపావళి దీపావళి సమయంలో భారీగా కొనుగోళ్లు జరిగాయి. జీఎస్టీ రేట్ల సవరణ తర్వాత వినియోగదారుల నుంచి డిమాండ్ కనిపించిందని ఆర్థిక నిపుణులు పేర్కొంటున్నారు. ఈ ఏడాది వినియోగం మరో పదిశాతానికిపైగా పెరిగే అవకాశాలున్నాయి. దాంతో అదనంగా రూ.20లక్షల కోట్ల మేర కొనుగోళ్లు జరగవచ్చని అంచనా వేస్తున్నారు. పండగ సీజన్‌లో వినియోగదారుల నుంచి బలమైన డిమాండ్, పన్ను విధానం, పెరుగుతున్న వినియోగం జీఎస్టీ వసూళ్లు పెరిగేందుకు కారణమని వినియోగం, పన్ను చెల్లింపులు సరైన దిశలో సాగుతున్నాయనేందుకు ఇది సానుకూలమని సూచికని కేపీఎంజీ ఇండియా భాగస్వామి అభిషేక్ జైన్ పేర్కొన్నారు.

ఇకపై నుంచి నలుగురు నామినీలను ఎంపిక చేసుకునే వీలు

బ్యాంకు ఖాతాదారులకు అలెర్ట్. బ్యాంకు నిబంధనల్లో కీలక మార్పులు

న్యూ డిల్లీ నవంబర్ 1 (ఎక్స్ ప్రెస్ న్యూస్);బ్యాంకు ఖాతాదారులకు అలెర్ట్. బ్యాంకు నిబంధనల్లో కీలక మార్పులు జరుగబోతున్నాయి. మారిన నిబంధనలు నేటి (నవంబర్ ఒకటి) నుంచి అమలులోకి వచ్చాయి. ఇటీవల కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ బ్యాంక్ అకౌంట్ల నామినీల విషయంలో కీలక మార్పులు చేసింది. ఇకపై నుంచి నలుగురు నామినీలను ఎంపిక చేసుకునే వీలు కల్పించింది. దాంతో బ్యాంకింగ్ సిస్టమ్‌లో క్లెయిమ్ సెటిల్‌మెంట్ మరింత సులభతరం కానున్నది. ఇందు కోసం కేంద్రం బ్యాంకింగ్ చట్టాలు (సవరణ) యాక్ట్‌లో మార్పులు చేసింది.బ్యాంకు నామినీలను నలుగురిని ఎంపిక చేసుకునేందుకు అవకాశం ఉండడంతో ఖాతాదారులకు ఉపయోగకరంగా ఉండనున్నది. వాస్తవానికి గతంలో ఈ పరిమితి ఇద్దరికి మాత్రమే అవకాశం ఉండేది. తాజాగా నలుగురు నామినీలు కలిగి ఉండడంతో వ్యక్తులు వారి నిధులు, ఆస్తులపై ఎక్కువ నియంత్రణను కలిగి ఉండనున్నారు. ఈ చర్య క్లెయిమ్ సెటిల్‌మెంట్ ప్రక్రియను మరింత పారదర్శకంగా, సులభంగా, క్రమబద్ధీకరించడానికి కేంద్రం ఈ మార్పులు చేసింది. కొత్త నిబంధనల ప్రకారం బ్యాంకులు.. నామినీ ఈమెయిల్ ఐడీ, మొబైల్ నంబర్‌ను తప్పనిసరిగా రికార్డు చేయాల్సి ఉంటుంది. బ్యాంక్ ఖాతాదారుల నిధులను రక్షించేందుకు, ఏదైనా అత్యవసర పరిస్థితుల్లో త్వరిత క్లెయిమ్ సెటిల్‌మెంట్‌ను నిర్ధారించేందుకు ఈ మార్పును అమలులోకి తీసుకువస్తున్నది. ఇది బ్యాంక్ వ్యవస్థలో జవాబుదారీతనం పెంచుతుంది. స్పష్టమైన సమాచార నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేస్తుంది.బ్యాంకింగ్ చట్టాల (సవరణ) చట్టం-2025 ప్రకారం.. బ్యాంకులు ప్రస్తుతం నలుగురు నామినీలను యాడ్ చేసేందుకు అనుమతి ఉంటుంది. వారి వివరాలు, ఈమెయిల్ చిరునామా, ఫోన్ నంబర్లు కూడా అవసరమవుతాయి. ఈ నియమం బ్యాంకులలో త్వరిత, పారదర్శక క్లెయిమ్ పరిష్కారం లక్ష్యాన్ని మరింత ముందుకు తీసుకెళుతుంది. ఈ నియమాలను 2025 కి ముందు అమలు చేయాలని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆదేశించింది. బ్యాంకు ఖాతాదారులు వారి కుటుంబ సభ్యులతో పాటు స్నేహితులు, వారికి సంబంధించిన విశ్వసనీయ వ్యక్తులను నామినీలుగా ఎంచుకోవచ్చు. ఇది ఖాతాలో తలెత్తే ఏవైనా అనధికార క్లెయిమ్‌లు, వివాదాలను త్వరగా పరిష్కరించేందుకు వీలు ఉంటుంది. బహుళ బ్యాంకు ఖాతాలు కలిగి ఉన్నా.. లేదంటే వారి నిధులను రక్షించుకోవాలనుకునే ఖాతాదారులకు ఈ చర్య ప్రత్యేకంగా సహాయపడుతుంది. నవంబర్ 1 నుంచి అమల్లోకి వచ్చే ఈ నియమాలు బ్యాంకింగ్ రంగంలో ఎక్కువ పారదర్శకత, జవాబుదారీతనం, భద్రతను నిర్ధారించడమే లక్ష్యం. నలుగురు నామినీలను జోడించే సామర్థ్యం వారి ఆర్థిక ప్రణాళికను బలోపేతం చేస్తుంది. భవిష్యత్తులో వివాదాల సమస్యను తగ్గిస్తుంది.

సెల్‌లో పబ్జీ గేమ్ ఆడుకుంటున్న యువకుడిపై కత్తితో దాడి చేయడంతో మృతి

అమరావతి నవంబర్ 1 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కాకినాడ జిల్లా జగ్గంపేటలో దారుణం చోటుచేసుకుంది. సెల్‌లో పబ్జీ గేమ్ ఆడుకుంటున్న యువకుడిపై కత్తితో దాడి చేయడంతో మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.... గుండేపల్లి మండలం ఎర్రంపాలెంలో గత రాత్రి ఒక ఇంటి వద్ద స్నేహితుడు చందూతో కలిసి బుంగ బాబ్జీ సెల్ ఫోన్ లో పబ్జీ గేమ్ ఆడుతున్నాడు. గేమ్ ఆపి ఇంటికి వెళ్ళిపోవాలని కాకద చిన్ని అనే స్థానికుడు హెచ్చరించాడు. మాట వినకపోవడ ంతో ఆగ్రహంతో ఇంటికి వెళ్ళి కత్తి తెచ్చి బాబ్జీ మెడపై చిన్ని నరికాడు. ఆసుపత్రికి తరలిస్తుండగా బాబ్జీ మృతి చెందాడు. గుండేపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఇంకా వివరాలు తెలియాల్సి ఉంది.

శ్రీ శారద రాజేశ్వర్ లకు ఉత్తమ ఆధ్యాత్మిక సాంస్కృతిక సేవ సేవ పురస్కారము

బాసర నవంబర్ 1 (ఎక్స్ ప్రెస్ న్యూస్);శ్రీ వాగ్దేవి సంస్కృత భారతి ఆధ్వర్యంలో బాసర క్షేత్రంలో శ్రీ జ్ఞాన సరస్వతి దేవాలయ సమీపములో శివయోగి నిర్మల అంబయ్య సిద్ధాంతి సిద్ధాశ్రమము(కోటి పారి వలింగ స్తూప సహిత ద్వాదశ జ్యోతిర్లింగ మందిరము) మాసో త్సవం సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమములు, అధ్యాత్మిక ధార్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు వైభవంగా జరిగినవి.ముందుగా దీపారాధన, కలశస్థాపన, పుణ్యాహవచనము ,లక్ష్మీ గణపతి, వల్లి దేవసేన సమేత సుబ్రమణ్య, కోటి పార్థివ లింగ సహిత ద్వాదశ జ్యోతిర్లింగములకు మహా రుద్రాభిషేకము , కుంకుమార్చన ,గణపతి, నవగ్రహ ,రుద్ర ,సరస్వతి హోమములు, భూదాన సంకల్ప పూజ, మరియు అన్నదానము ఘనంగా నిర్వహిం చారు.జాతీయ అంతర్జాతీయ స్థాయిలో పేరు ప్రఖ్యా తలు గడించిన వాసుదేవాసత్సంగ్ సభ్యులు, కోటి పార్థివలింగ స్తూప మందిర సలహాదారులు, శ్రీ శారద రాజేశ్వర్ లకు ఉత్తమ ఆధ్యాత్మిక ధార్మిక సేవా పురస్కారం ఆశ్రమ వ్యవస్థాపక అధ్యక్షులు శివ శ్రీ నిర్మల అంబికా నాథ శర్మ దంపతులు అందజేసినారు . మాసోత్సవము విజయవంతం కావడానికి కారకులైన ధూప దీప నైవేద్య కమిటీ సభ్యులు మాధవి ,రవివర్మ ,విజయ, భారతి ,తోట పద్మ, సుమన్, కె రాజేశ్వరి ,ఉమా శైలజ, యాదమ్మ ,గాదెభరత్ ,శరత్, జ్యోతి, చిం తాస్వరూపారాణి, ఎస్ సునీత ,వింజమూరి రామలక్ష్మి ,బెజవాడ లాస్య, కొండ వీణ, రుక్మిణి ,రజిత, తదిత రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపినారు .మరియు ప్రతి నెల మూడవ ఆదివారము మాసోత్సవం సందర్భ ంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఆధ్యాత్మిక ధార్మిక కార్యక్రమంలో భాగంగా ఉచితముగా ఎలాటి ఎంట్రీ ఫీ తీసుకోకుండా నృత్య ప్రదర్శనలు నిర్వహించనున్నామని ఆసక్తి గల నాట్య గురువులు తమ పిల్లల చేత నృత్య ప్రదర్శన చేయించదలచిన వారు 9948332032 సంప్రదించి తమ పేరు నమోదు చేసుకోవలసినది గా శర్మ కోరారు.

50 మంది కృష్ణా వాసులు సురక్షితం

అమరావతి, నవంబర్ 1:ఏపీ ఐటీ మంత్రి నారా లోకేష్ చొరవతో 50 మంది కృష్ణా జిల్లా వాసులకు తమిళనాడు పోలీసులు రక్షణగా నిలిచారు. కృష్ణా జిల్లాలోని కోడూరు, విజయవాడ ప్రాంతాలకు చెందిన 50 మంది మొక్కుబడుల నిమిత్తం తిరుపతి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో తమిళనాడు రాష్ట్రంలో నాగపట్నం లోని వేలంకిణి ప్రాంతానికి వెళ్లారు.

వేలంకిణి మాతను దర్శించుకుని అనంతరం తిరుగు ప్రయాణానికి సిద్ధమయ్యారు. అనంతరం బస్సుల్లోకి ఎక్కి ప్రయాణానికి సిద్ధమైన సమయంలో 50 మంది ప్రయాణికులు తమ లగేజీని బస్సులో సర్దుతున్న తరుణంలో స్థానిక ఆటోవాలాలు బస్సు ను వక్కకు తీయాలని ఆదేశించారు.

ఐదు నిమిషాలు ఆగమని పర్యాటకులు చెప్పగా, పర్యాటకుల మాటలు పట్టించుకోని ఆటోవాలాలు చిన్న పిల్లలు, ఆడోళ్లు అని లేకుండా గొడవ పడ్డారు. ఒకానొక స్థితిలో దాడి చేసేందుకు కర్రలు, రాడ్లు తో సిద్ధమయ్యారు. వెంటనే తిరుపతి శ్రీనివాసరావు ప్రముఖ వాక్యపదేశకులు కొడాలి విజయ్ కుమార్ ద్వారా రాష్ట్ర మంత్రి నారా లోకేష్ పర్సనల్ అధికారులకు సమాచారం తెలియజేశారు.

వెంటనే స్పందించిన నారా లోకేష్ తమిళనాడు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ కు ఫోన్ చేసి చెప్పారు. వెంటనే ఆయన అక్కడి ఐజికి ఫోన్ చేయగా , ఐజీ నుంచి ఎస్పికి ఫోన్ వచ్చిందని, నాగపట్నం జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా డిఎస్పీకి సమాచారం ఇవ్వటంతో వెంటనే స్థానిక ఎస్సై సిబ్బందితో ఘటన స్థలికి చేరుకున్నారు. కృష్ణాజిల్లా జిల్లా వాసులకు అండగా నిలిచి రక్షణ కల్పించారు.

కృష్ణా జిల్లా వాసులు ప్రయాణిస్తున్న బస్సు కు దాదాపు 30 కిలోమీటర్ల వరకు ఎస్సై ఆధ్వర్యంలో పోలీసులు రక్షణగా నిలిచారు. సందర్భంగా తిరుపతి శ్రీనివాసరావు మాట్లాడుతూ యువనేత, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ సమస్యను కొడాలి విజయ్ కుమార్ ద్వారా వివరించామని, నిమిషాల సమయంలోనే స్పందించి లోకేష్ కృషితో తాము స్వగ్రామాలకు రావటం పట్ల ఆయనకు, తమిళనాడు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తిరుపతి శ్రీనివాసరావు, పర్యాటకులు అన్నారు.

ప్రభుత్వ ఉద్యోగుల డిమాండ్‌లను వెంటనే పరిష్కరించాలి

-బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి వీ శ్రీనివాస్ గౌడ్ డిమాండ్

హైదరాబాద్ నవంబర్ 1 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగుల డిమాండ్‌లను వెంటనే పరిష్కరించాలని బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి వీ శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో పార్టీ నాయకులు స్వామి గౌడ్, దేవిశ్రీప్రసాద్‌తో కలిసి ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ఉద్యోగుల పాత్ర ఎంతో ఉందన్నారు. రాష్ట్రం వచ్చిన తర్వాత ఉద్యోగులకు దేశంలో ఎక్కడా లేని విధంగా కేసీఆర్ మంచి ఫిట్‌మెంట్లు ఇచ్చారని చెప్పారు.రెండు పీఆర్సీలు ఇచ్చారని గుర్తుచేశారు. కేసీఆర్ కంటే ఎక్కువ ఇస్తామంటే ఉద్యోగులు కాంగ్రెస్‌కు ఓట్లేశారని, రిటైర్డ్ ఉద్యోగులు తమ బెనిఫిట్స్ రాక నానా యాతన పడుతున్నారని అన్నారు. పదివేల మంది డబ్బులు రాక ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. ఇప్పటికే 250 మంది గుండె పగిలి చనిపో యారన్నారు. వారి మరణాలకు ప్రభుత్వానిదే బాధ్యత అని వ్యాఖ్యానించారు. ఓల్డ్ పెన్షన్ స్కీమ్ తెస్తామని తేలేదని విమర్శించారు.ఉద్యోగులు దాచుకున్న డబ్బును ప్రభుత్వం వాడుకుంటోందని ఆరోపించారు. ఉద్యోగులకు 44 శాతం ఫిట్‌మెంట్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ ఉద్యోగులకు కూడా పీఆర్‌సీ ఇచ్చిన ఘనత కేసీఆర్‌దేనని శ్రీనివాస్ గౌడ్ చెప్పారు. ఇక శాసనమండలి మాజీ చైర్మన్ స్వామి గౌడ్ మాట్లాడుతూ.. రిటైర్డ్ ఉద్యోగులు అనారోగ్యం పాలైనా చికిత్స చేసుకోలేని పరిస్థితి ఉందని అన్నారు. మెడికల్ రీయింబర్స్‌మెంట్ డబ్బులు రావడం లేదని చెప్పారు.కేసీఆర్ దయామయుడిలా ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులకు ఎవరూ చేయలేని పనులు చేశారని అన్నారు. ఉద్యోగుల డిమాండ్లు నెరవేరాలంటే జూబ్లీ హిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్‌ను ఓడించాలని చెప్పారు. కార్పొరేషన్ మాజీ చైర్మన్ జీ దేవీప్రసాద్ మాట్లాడుతూ.. మేనిఫెస్టోలో ఉద్యోగులకు ఇచ్చిన హామీల అమలును కాంగ్రెస్ ప్రభుత్వం తుంగలో తొక్కిందని విమర్శించారు. నెలలో మొదటి తారీఖున జీతాలిస్తున్నామన్న పేరుతో ఉద్యోగుల డిమాండ్లు వేటినీ కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపించారు.కాంట్రాక్టు ఉద్యోగులకు మొదటి తారీఖున జీతాలు రావడం లేదని చెప్పారు. కేసీఆర్ హయాంలో మాత్రం ఉద్యోగులకు మొదటి తారీఖున జీతాలు రావడం లేదని దుష్ప్రచారం చేశారని మండిపడ్డారు. బీసీ హాస్టల్ ప్రైవేటు బిల్డింగులకు అద్దె చెల్లించడం లేదని ఆరోపించారు. పెన్షనర్స్ చాలా ఇబ్బందుల్లో ఉన్నారని చెప్పారు. గతంలో డీఏలు ఎగ్గొట్టిన వారికి ఉద్యోగులు గుణపాఠం చెప్పారు. రేవంత్ రెడ్డికి కూడా జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్‌కు తొడపాశం పెడితే ఉద్యోగుల సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. ఉద్యోగులు, పెన్షనర్‌లు జూబ్లీహిల్స్‌లో బీఆర్ఎస్ వైపే ఉన్నారని చెప్పారు. ఉపఎన్నిక ఉందని నిన్న భట్టి విక్రమార్క రిటైర్డ్ ఉద్యోగుల బకాయిల చెల్లింపునకు కొన్ని నిధులు విడుదల చేశారని విమర్శించారు. గతంలో రూ.700 కోట్లు ప్రతి నెలా కేటాయిస్తామని చెప్పి మాట తప్పారని గుర్తుచేశారు. చివరకు రవీంద్ర భారతి కార్యక్రమంలో సీఎం చేతుల మీదుగా ఉద్యోగ నియామక పత్రాలు పొందిన వారికి కూడా మూడు నెలలుగా జీతాలు ఇవ్వలేదని చెప్పారు.మాటలు తప్ప చేతలు చేతగాని ఈ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులు నమ్మే పరిస్థితి లేదని అన్నారు. ఈ ప్రెస్ మీట్‌లో ఉద్యోగసంఘాల నాయకులు భుజంగ రావు, సుమిత్రానంద్, హమీద్, వేణుగోపాల స్వామి పాల్గొన్నారు. ప్రెస్ మీట్ తర్వాత ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలపై బీఆర్ఎస్ రూపొందించిన కరపత్రాన్ని నేతలు విడుదల చేశారు.

బాబా ఫసీయుద్దీన్‌ను ఎందుకు బైండోవర్ చేయడం లేదు.. : ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

హైదరాబాద్ నవంబర్ 1 (ఎక్స్ ప్రెస్ న్యూస్): జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఓటర్లను తీవ్ర భయాందోళనకు గురి చేస్తున్న కాంగ్రెస్ కార్పొరేటర్ బాబా ఫసీయుద్దీన్‌పై బీఆర్ఎస్ నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మండిపడ్డారు. బాబా ఫసీయుద్దీన్‌పై చర్యలు తీసుకోవాలని ఆర్ఎస్పీ పోలీసులను డిమాండ్ చేశారు.బెదిరింపులకు పాల్పడి, సర్దార్ అనే వ్యక్తి ఆత్మహత్య చేసుకునేలా ఉసి గొల్పి, బహిరంగంగా అందరినీ బెదిరిస్తూ ఓటర్లను ప్రభావితం చేస్తున్న కాంగ్రెస్ కార్పొరేటర్ బాబా ఫసీయుద్దీన్‌ను పోలీసులు ఎందుకు బైండోవర్ చేయడం లేదు? అని ఆర్ఎస్పీ ప్రశ్నించారు. 5 నెలలు గడిచినా కేసులో పురోగతి ఎందుకు లేదు? పైగా అతనికే గన్‌మెన్లను ఇచ్చి స్టార్ క్యాంపెయినర్‌ను చేసి మంత్రుల వెంట తిప్పుతున్నారు అని పేర్కొన్నారు. కాంగ్రెస్‌కు ఒక న్యాయం.. ఇతరులకు మరొక న్యాయమా..? అని ఎన్నికల సంఘాన్ని, హైదరాబాద్ సీపీని ప్రశ్నించారు. వెంటనే ఈ బాబాను అరెస్ట్ చేసి, రౌడీషీట్ ఓపెన్ చేసి జైలుకు పంపాలి. లేదంటే బోరబండలో ఎన్నికలు సజావుగా సాగే పరిస్థితి లేదు అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు.

పేదల సామాజిక భద్రతకే..ఎన్టీఆర్ భరోసా పింఛన్లు

విజయవాడ, నవంబర్ 1: రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేదల సామాజిక భద్రత, ఆర్థిక భరోసానే ప్రధాన లక్ష్యంగా ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేస్తున్నట్లు విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ తెలిపారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గం 55వ డివిజన్ ఆరు పంపుల బావి సెంటర్ లో శనివారం ఎంపీ కేశినేని శివనాథ్ పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో వెస్ట్ ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి వత్తిపాటి శ్రీధర్‌తో కలిసి పాల్గొన్నారు.

లబ్ధిదారులతో స్వయంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడి.. పెన్షన్ తో పాటు మహిళలకు,వారి కుటుంబాలకు అందుతున్న సంక్షేమ పథకాల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ.. విజనరీ లీడర్ సీఎం చంద్రబాబు సారథ్యంలో పేదల సంక్షేమంలో ఎక్కడా రాజీ పడకుండా కూటమి ప్రభుత్వం పథకాలు అమలు చేస్తోందన్నారు.

కార్యక్రమంలో 55వ డివిజన్ ప్రెసిడెంట్ జాహీద్, రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి ఎమ్.ఎస్.బేగ్, రాష్ట్ర మైనార్టీసెల్ ప్రధానకార్యదర్శి ఫతావుల్లాహ్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్ , టీడీపీ ఎన్టీఆర్ జిల్లా వాణిజ్య విభాగ అధ్యక్షుడు సొలంకి రాజు, తెలుగు మహిళ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఆషా, తెలుగు మహిళ పశ్చిమ నియోజకవర్గ అధ్యక్షురాలు సంఖాని నరిత, గొల్లపూడి మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పాల మాధవ, బుద్దా ఆలయ చైర్మన్ పిళ్లా సుదర్శన్, సీనియర్ నాయకులు కామా దేవరాజు, డివిజన్ ప్రెసిడెంట్లు అజీజ్, దుర్గరావు, గంగాధర్,బడుగు వెంకన్న, కుంచం దుర్గరావు, రాంబాబు, అమర మురళీ, బుదాల నందకుమారి, నాయకులు అన్వర్, నహీద్, క్లస్టర్ ఇన్చార్జులు సుబ్బారెడ్డి, ధనేకుల సుబ్బారావు, సుభాని, సుభాని కిరణ్ పాల్గొన్నారు.

జూబ్లీహిల్స్ ప్రజల వద్ద ఓటు అడిగే హక్కు కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదు

- బిజెఎల్పీ నాయకుడు శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి

హైదరాబాద్ నవంబర్ 1 (ఎక్స్ ప్రెస్ న్యూస్);జూబ్లీహిల్స్ ప్రజల వద్ద ఓటు అడిగే హక్కు కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదని బిజెఎల్పీ నాయకుడు శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యాల, అసమర్థ, మోసాల పాలనపై బిజెపి చార్జ్‌షీట్ విడుదల సందర్భంగా మహేశ్వర్ రెడ్డి మాట్లాడారు.3 నెలల కాంగ్రెస్ పాలనలో ఇచ్చిన 420 హామీల్లో ఒక్కటీ నెరవేర్చని పూర్తిగా వైఫల్యం చెందిన ప్రభుత్వానికి జూబ్లీహిల్స్ ప్రజల వద్ద ఓటు అడిగే హక్కు లేదు.జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచార సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బ్లాక్ మెయిల్ ప్రచారానికి దిగజారారు."కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయకుంటే రూ.2000 పెన్షన్ కట్ అవుతుంది, 25వేల రేషన్ కార్డులు రద్దవుతాయి, ఉచిత బియ్యం రావు" అని ప్రజలను భయపెట్టే విధంగా మాట్లాడారు. ఇది పూర్తిగా బ్లాక్‌మెయిల్ టాక్టిక్.ఇలాంటి బెదిరింపులు ప్రజాస్వామ్యానికి విరుద్ధం, ఎన్నికల నిబంధనలకు వ్యతిరేకం.ప్రజలను భయపెట్టి ఓట్లు దండుకునే ప్రయత్నం చేస్తున్నందుకు మేము ఈ వ్యవహారాన్ని ఎన్నికల సంఘం దృష్టికి తీసుకెళ్లబో తున్నాం. రేవంత్ రెడ్డి గారు మీరు ఇచ్చిన హామీలను ఒక్కటైనా నెరవేర్చక, ఇప్పుడు ప్రజల సంక్షేమ పథకాల పేరుతో బ్లాక్‌మెయిల్ చేస్తున్నారు.

రాజ్యాంగ సవరణ తోనే బీసీ రిజర్వేషన్ల సమస్యకు పరిష్కారం

- తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్

హైదరాబాద్ నవంబర్ 1 (ఎక్స్ ప్రెస్ న్యూస్);బీసీలకు రిజర్వేషన్లు జనాభా దామాషా ప్రకారం కల్పించాలంటే లోక్ సభ, రాజ్యసభల్లో బీసీ రిజర్వేషన్ల బిల్లును పార్లమెంటులో పటిష్టంగా పాస్ చేసి రాష్ట్రపతి గారితో ఆమోదింపజేయాలని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్ డిమాండ్ చేసారు. శనివారం హిమాయత్ నగర్ బీసీ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ ద్వారా చేసిన చట్టాన్ని కోర్టులు ఏమిచెయ్యలేవని, అగ్రకుల పేదలకు ఇచ్చిన ఈడబ్లుఎస్ రిజర్వేషన్లు 9వ షెడ్యూల్లో ఏమి పెట్టలేదు అని స్పష్టం చేశారు,రాజ్యాంగ సవరణ మాత్రమే బీసీ రిజర్వేషన్లకు శ్రీరామ రక్ష అని పేర్కొన్నారు.ఒకవేళ రాజ్యాంగం లోని 9 షెడ్యూల్డ్ లో పెట్టిన కోర్టు లు సమీక్ష చేస్తాం అని అనేక సందర్భాలలో వెల్లడించాయన్నారు.అంటే బీసీల రిజర్వేషన్లకు 9 వ షెడ్యూల్ కూడా రక్షణ ఇవ్వలేదు అనే విషయాన్ని తెలియజేస్తున్నది, కావున బీసీలకు రాజ్యాంగ సవరనే శరణ్యం అనే విషయం స్పష్టం అవుతుందన్నారు. పార్లమెంట్ లో బీసీ రిజర్వేషన్ల బిల్లుకు అన్ని పార్టీలు స్వచ్ఛందంగా మద్దతు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు, బీసీలకు మద్దతు ఇవ్వని పార్టీలను వచ్చే సార్వత్రిక ఎన్నికలలో బీసీలు తగిన బుద్ధి చెపుతారు అని హెచ్చరించారు.రాహుల్ గాంధీ గారు బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని దేశవ్యాప్తంగా అనేక సభల్లో మాట్లాడం హర్షణీయం అని పేర్కొన్నారు.బీసీల రిజర్వేషన్ల బిల్లును పార్లమెంట్ లో బీజేపీ పెట్టడానికి సుముఖంగా లేదు, కావున బీజేపీ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పై బీసీలకు నమ్మకం లేదన్నారు. కాబట్టి కాంగ్రెస్ పార్టీ చొరవ తీసుకొని ప్రయివేటు బిల్లును పార్లమెంటులో చర్చకు పెట్టాలని డిమాండ్ చేశారు.రాహుల్ గాంధీ పార్లమెంట్ లో ప్రతి పక్ష నేతగా బీసీల రిజర్వేషన్ల సాధన కోసం ప్రైవేటు బిల్లును పార్లమెంటులో ప్రవేశ పెట్టాలని డిమాండ్ చేశారు.బీసీ రిజర్వేషన్ల బిల్లును పార్లమెంటులో ప్రవేశ పెట్టడానికి రాహుల్ గాంధీ దగ్గరికి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర నుంచి అఖిలపక్షంను ఢిల్లీకి తీసుకు వెళ్ళాలని మేకపోతుల నరేందర్ గౌడ్ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎర్ర శ్రీహరి గౌడ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, దుగ్గని శ్యామల ముదిరాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, గిరగాని భిక్షపతి గౌడ్ రాష్ట్ర కార్యదర్శి, కాడబోయిన మల్లేష్ యాదవ్, బీసీమహిళ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పులియగారి సరితా అంబాదాస్ ముదిరాజ్, తెలంగాణ బీసీ మహిళ సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండపల్లి రజిత పటేల్, గౌని రాజేష్

దేశ ప్రజల భవిష్యత్తు బాగుండాలంటే రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి కావాలి

-ఆనాడు ఇందిరా గాంధీ ప్రపంచ దేశాలను శాసిస్తే .. -ఈనాడు ప్రపంచ దేశాలు ప్రధాన మంత్రి మోడీని శాసిస్తున్నారు -టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి

సంగారెడ్డి నవంబర్ 1 (ఎక్స్ ప్రెస్ న్యూస్);దేశ ప్రజల భవిష్యత్తు బాగుండాలంటే రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి కావాలని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. సంగారెడ్డి లో మీడియా సమావేశం

లో మాట్లాడుతూ ...ఆనాడు ఇందిరా గాంధీ ప్రపంచ దేశాలను శాసిస్తే ..ఈనాడు ప్రపంచ దేశాలు ప్రధాన మంత్రి మోడీని శాసిస్తున్నాయన్నారు. తెలంగాణ లో 14 ఎంపి లను, ఆంధ్ర ప్రదేశ్ లో 20 ఎంపిలను గెలిపిస్తే రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి అవుతారు, రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయితే తెలంగాణ అభివృద్ధి కావడం తో పాటు ఆంధ్ర ప్రదేశ్ కు ప్రత్యేక ప్యాకేజీ, వైజాగ్ స్టీల్ ప్లాంట్ సమస్య పరిష్కారం ,పోలవరం పూర్తి అవుతుందన్నారు....తెలంగాణ, ఏపి ప్రజలు ఇప్పటినుండే ఆలోచన చేయాలని జగ్గ రెడ్డి విజ్ఞప్తి చేసారు. తెలంగాణ లో పదేళ్లు కేసీఆర్, ఏపి లో పదేళ్లు జగన్, చంద్ర బాబులు ముఖ్యమంత్రులుగా ఉండి కేంద్రం లో బీజేపీ కి మద్దతు ఇచ్చినా కేంద్రం నుండి నిధులు తెచ్చి అభివృద్ధి చేయడం లో విఫలం అయ్యారు రెండు రాష్ట్రాల ప్రజలు ఈ విషయాన్ని గమనించాలన్నారు. భారత దేశం సాఫ్ట్ వేర్, ఐటి రంగాల్లో అభివృద్ధి సాధించిందంటే అందుకు కారణం రాజీవ్ గాంధీ సాఫ్ట్ వేర్, ఐటీ రంగాల్లో ఈనాడు కోట్ల మంది ప్రజలు ఉద్యోగాలు చేస్తున్నారంటే ఆనాడు రాజీవ్ గాంధీ చేసిన కృషే కారణ మన్నారు.ఈ విషయాన్ని కూడా ప్రజలు గమనించాలన్నారు. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, మన్మోహన్ సింగ్ నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వం హయాం లో ఉపాధి హామీ పథకం తీసుకువచ్చి దేశ వ్యాప్తంగా గ్రామ గ్రామాన పేదలకు ఉపాధి కల్పించారన్నారు.ఈ పదేళ్ల బీజేపీ ప్రభుత్వం లో మహిళల ఉపాధి, యువతకు ఉద్యోగాలు, పేదలకు న్యాయం జరిగిందని చెప్పగలరా? అని ప్రశ్నించారు. విదేశాల్లోని నల్లధనం తీసుకువచ్చి ఒక్కొక్కరి బ్యాంక్ అకౌంట్ లో 15 లక్షలు వేస్తానని, సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని హామీ ఇచ్చిన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ని దేశ ప్రజలు ఎందుకు ప్రశ్నించడం లేదన్నారు. కేసీఆర్, జగన్, చంద్రబాబు లు మోడీ నీడలోనే పాలన కొనసాగించారు 300 కాంగ్రెస్ ఎంపి స్థానాల ను గెలిపించి దేశ ప్రజలు రాహుల్ గాంధీ ని ప్రధాన మంత్రి ని చేసే ఆలోచన చేయాలి మాట ఇస్తే మాట మీద నిలబడే వ్యక్తి రాహుల్ గాంధీ , రాహుల్ గాంధీ కుటుంబం మన్నారు.

రక్తదానం.. ప్రాణదానమే..

-70 మంది విద్యార్థుల రక్తదానం

నంద్యాల, నవంబర్ 1: రక్తదానం చేయటం అంటే ఇంకొకరికి ప్రాణదానం చేయడంతో సమానమైన దని శ్రీరామకృష్ణ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ బి రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. పోలీస్ అమరవీరుల సంస్కరణ దినోత్సవాల్లో భాగంగా శనివారం శ్రీ రామకృష్ణ విద్యా సంస్థల కళాశాలలో చైర్మన్ రామకృష్ణారెడ్డి,అడిషనల్ ఎస్పీ అడ్మిన్ యుగంధర్ బాబు ఆధ్వర్యంలో రక్తదాన శిబిర కార్యక్రమాన్ని నిర్వహించారు.

రక్తదాన శిబిరం లో పాగొన్న 70 మంది విద్యార్థులను ఆయన ప్రశంసించారు. ఇప్పుడే కాకుండా ఇలాంటి ఎన్నో సేవా కార్యక్రమాల్లో కలశాల విద్యార్థులు పలు పంచుకుని ఒక మంచి సమాజముకై పాటు పడాలని తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థులతో పాటు ఎన్ ఎస్ ఎస్ ఆఫీసర్ విజయ్, అధ్యాపకులు ఇంతియాజ్ అహ్మద్ అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

6 గ్యారెంటీలు, మరియు మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల అమలులో తీవ్ర వైఫల్యం

-బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు -గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ వైఫల్యాల పై బిజెపి చార్జ్‌షీట్"ను విడుదల

హైదరాబాద్ నవంబర్ 1 (ఎక్స్ ప్రెస్ న్యూస్);+తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 23 నెలలు పూర్తవుతున్న సందర్భంలో, ఆ పార్టీ గత ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలు, 6 గ్యారెంటీలు, మరియు మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల అమలులో తీవ్ర వైఫల్యం చెందింది. ఈ నేపథ్యంలో, కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యాలను బహిర్గతం చేస్తూ, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన సమావేశంలో బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు "కాంగ్రెస్ వైఫల్యాలపై చార్జ్‌షీట్"ను విడుదల చేశారు.కాంగ్రెస్ పార్టీ 2023 ఎన్నికల ముందు విడుదల చేసిన 60 పేజీల మేనిఫెస్టోలో 420 హామీలు, 13 ముఖ్య వాగ్దానాలు, అలాగే 100 రోజుల్లో ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని చెప్పింది. కానీ ఈ రోజు 100 రోజులు కాదు, దాదాపు 1000 రోజులు గడుస్తున్నా, ఒక్క హామీ కూడా నెరవేర్చలేకపోయింది. తెలంగాణ పేదల మీద కాంగ్రెస్ పెట్టిన ఈ హస్తం నిజానికి అభయ హస్తం కాదు భస్మాసుర హస్తం.ప్రజలకు ఇచ్చిన మాటలను నిలబెట్టుకోలేని కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను ఈ చార్జ్‌షీట్ రూపంలో రాష్ట్ర బిజెపి ప్రజల ముందుకు తీసుకువస్తోంది.ఈ సమావేశంలో బిజెఎల్పీ నాయకుడు ఏలేటి మహేశ్వర్ రెడ్డి , చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి , మెదక్ ఎంపీ రఘునందన్ రావు , ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ , బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతమ్ రావు , బిజెపి రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షులు లక్ష్మీ బసవ నరసయ్య , పార్టీ సీనియర్ నాయకులు ప్రకాశ్ రెడ్డి , సంగప్ప , దిలీప్ ఆచారి , తదితర నాయకులు పాల్గొన్నారు.

హన్మాజీపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, జడ్పీ ఉన్నత పాఠశాలలో ఆకస్మిక తనిఖీ చేసిన ఇంచార్జ్ జిల్లా జిల్లా ఇంచార్జ్ జిల్లా గరి మ అగ్రవాల్

రాజన్న సిరిసిల్ల, నవంబర్ 1: (నేటినిజం ప్రతినిధి): జిల్లాలోని ప్రభుత్వ దవాఖానల్లో ప్రసవాల సంఖ్య పెంచేందుకు కృషి చేయాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.వేములవాడ మండలం హన్మాజీపేటలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఇంచార్జి కలెక్టర్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పీ హెచ్ సీ లో సిబ్బంది హాజరు, ఓపీ, మందుల రిజిస్టర్, వ్యాక్సిన్ గది, మందులు ఇచ్చే గదిని పరిశీలించారు. దవాఖానలో అందుతున్న వైద్య సేవలపై రోగుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. గర్భిణీలు అందరూ ప్రభుత్వ దవాఖానల్లో పేర్లు నమోదు చేసుకునేలా చూడాలని, ఇక్కడ అందుతున్న సేవలు, వసతులపై అవగాహన కల్పించాలని నిరంతరం పరీక్షలు చేసి వైద్యం అందించాలని సూచించారు. సర్కార్ దవాఖానల్లోనే ప్రసవాలు చేసుకునేలా ప్రోత్సహించాలని పేర్కొన్నారు. ఆశా కార్యకర్తలతో సమావేశం నిర్వహించి, సీజనల్ వ్యాధులు తదితర అంశాలపై అవగాహన కల్పించాలని సూచించారు. వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పై ఆసుపత్రికి వచ్చే వారికి వివరించాలని తెలిపారు.

మెనూ ప్రకారం భోజనం అందించాలివేములవాడ మండలం హన్మాజీపేటలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల, సిబ్బంది రిజిస్టర్లు తనిఖీ చేశారు. తరగతి గదుల్లో విద్యా బోధనను పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం విద్యార్థులకు అందించాలని సూచించారు. విద్యాలయం ఆవరణ శుభ్రంగా ఉండేలా చూసుకోవాలని ఆదేశించారు.

కొనసాగిన కూల్చివేతలు..

-తండ్రీ కొడుకుల ఆత్మహత్యా యత్నం..

మంచిర్యాల నవంబర్ 1: మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మున్సిపాలిటీ చేపట్టిన రోడ్డు విస్తరణ పనుల్లో బాగంగా రెండవ రోజు ప్రధాన రహదారిని ఆనుకుని ఉన్నకోళ్ల దుకాణలు, పండ్ల దుకాణలు, టేలాలు, జే సీ బీ లతో కూల్చి వేశారు. ఎండీ గౌస్, అతని కొడుకు ఇమ్రాన్ లు తమ దుకాణాలు కూల్చవద్దని పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు.

వెంటనే గమనించిన వన్ టౌన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస రావు అక్కడికి చేరుకుని వారిని అదుపులోకి తీసుకున్నారు. దీంతో కొద్ది సేపు అక్కడ ఉద్రిక్తత వాతావరణం ఏర్పడింది. బెల్లంపల్లి ఏ ఆర్ పోలిస్ హెడ్ క్వార్టర్స్ నుంచి ప్రత్యేక పోలీసులు భారీ పోలీస్ బందోబస్త్ నిర్వహించారు. కాగా రోడ్డు విస్తరణ కూల్చివేతలను బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ పరిశీలించారు.

ధర్నా చేపట్టిన చిరు వ్యాపారస్తులు..

తమ దుకాణాలు కూల్చవద్దని కొందరు చిరు వ్యాపారులు ప్రధాన రహదారి పై రాస్తారోకో చేశారు. తమకు న్యాయం చేయాలనీ, పునరావాసం కల్పించాలని డిమాండ్ చేశారు. పోలీసులు వారికి నచ్చ జెప్పారు. మున్సిపల్ కమిషనర్ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. వ్యాపారస్తులు కూల్చివేతలు ఆపాలంటూ పెట్రోల్ పోసుకొని తండ్రి,కొడుకులు ఆత్మహత్యయత్నానికి ప్రయత్నించడంతో పోలీసులు అడ్డుకున్నారు. ఇద్దరిని అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు.

చిరు వ్యాపారస్తులు మాట్లాడుతూ.. తాము గత 30 సంవత్సరాలుగా జీవనోపాధి కోసం షాపులు, షెడ్లను ఏర్పాటు చేసుకొని వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామన్నారు. కూల్చివేతలు ఆపాలంటూ తాము హైకోర్టును ఆశ్రయించామని అన్నారు. హైకోర్ట్ ఆర్డర్ ఇచ్చినా మున్సిపల్ అధికారులు కూల్చివేతలు చేపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమను ఆదుకోవాలని అధికారులను చిరు వ్యాపారులు వేడుకున్నారు.

పట్టణంలో చాలా కాలంగా ఎస్సీ కమ్యూనిటీ హాలు ప్రక్కన ప్రధాన సర్లేజ డ్రైన్ ను ఆనుకొని ఉన్న ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి కొందరు వ్యక్తులు కట్టిన ఆక్రమణలను కూడా జేసీబీలతో మున్సిపల్ సిబ్బంది కూల్చి వేశారు. ప్రధాన కాలువ ప్రక్కన ఉన్న ఆక్రమణలను హైడ్రా నిబంధనల ప్రకారం కూల్చి వేస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు.

సమగ్ర ప్రణాళిక సిద్ధం చేయాలి..

-కలెక్టర్ ఆదేశాలు..

హైదరాబాద్, నవంబర్ 1: జిల్లాలో వ్యవసాయ అనుబంధ రంగాల అభివృద్ధి కోసం సమగ్ర ప్రణాళికను సిద్ధం చేయాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో పీఎం ధన్ ధాన్య కృషి యోజన పథకం అమలు పై వ్యవసాయ, పశుసంవర్ధక, పాడి పరిశ్రమ, హార్టికల్చర్, మత్స్యశాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో ఆయా రంగాల ఉత్పాదకతను పెంచే దిశగా అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పని చేయాలని సూచించారు. అన్ని పారామిటర్లను కలిగిన పూర్తి డాక్యుమెంటేషన్ సిద్ధం చేయాలని ఆదేశించారు.

జిల్లాలో పథకం అమలును పర్యవేక్షించడానికి కేంద్ర ప్రభుత్వం నుంచి ప్రత్యేక ఐఏఎస్ అధికారి రానున్నారని కలెక్టర్ తెలిపారు. ఆ అధికారి సమీక్షకు ముందే ప్రతి శాఖ తమ విభాగానికి సంబంధించిన పూర్తి వివరాలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు జిల్లా కలెక్టర్ సంచిత్ గంగ్వర్, ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్, డిప్యూటీ కలెక్టర్ శ్రీరామ్ ప్రణీత్, అధికారులు సాయిబాబా, జాన్ సుధాకర్, రహమాన్, ఈశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తడిసిన పత్తిని కొనుగోలు చేయాలి..

-అలా అనడం సరైనది కాదు..

నల్గొండ, నవంబర్ 1: నల్గొండ జిల్లాలో మొంథా తుఫాను వలన తడిసిన, రంగు మారిన పత్తిని సీపీఐ అధికారులు, నిబంధనలను సడలించి కొనుగోలు చేయాలని ఆర్.జానయ్యకు వెమోరండం సమర్పించారు. ఈ సందర్భంగా శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ.. సీపీఐ అధికారులను మద్దతు ధర 8010 రూపాయలు చెల్లించి కొనుగోలు చేయాలని మార్కెట్ అధికారులను కోరారు. ఈ

సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి లొడంగి శ్రవణ్ కుమార్ డిమాండ్ చేశారు. శనివారం చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి అధికారులు నాణ్యత పేరుతో 12 శాతం ఉంటేనే మద్దతు ధర చెల్లిస్తామని అనడం సరైనది కాదని అన్నారు. ప్రభుత్వం క్వింటాల్ పత్తికి కార్యక్రమంలో సీపీఐ నాయకులు ఎండి అక్బర్, ఎస్కే షరీఫ్, పట్టణ నాయకులు అంజయ్య పాల్గొన్నారు.

నవీన్ యాదవ్ ను గెలిపిస్తే..జూబ్లీహిల్స్ ను అభివృద్ధి చేసుకుందాం

-బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్

రాజన్న సిరిసిల్ల, నవంబర్ 1: (నేటినిజం ప్రతినిధి): కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ను గెలిపిస్తే జూబ్లీహిల్స్ ను అభివృద్ధి జరుగుతుందని బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి, వేములవాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్ అన్నారు. శనివారంరెండవ రోజు జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో ఎర్రగడ్డ బంజారా నగర్ ఆనంద్ నగర్ లో వేములవాడ కాంగ్రెస్ పార్టీ నాయకుల ఎన్నికల ప్రచారం నిర్వహించారు.జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కోసం వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఎర్ర గడ్డ బంజారా నగర్, ఆనంద్ నగర్ లో గడపగడపకు తిరుగుతూ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అవుతున్న సందర్భంలో అనేక సంక్షేమ పథకాలు పేద ప్రజలకు అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కిందని వారు అన్నారు.పేద బడుగు బలహీన వర్గాలకు అండగా ఉండే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని వారన్నారు. ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు కట్టించినటువంటి ఘనత రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి దక్కుతుందని అందుకు జూబ్లీహిల్స్ ఓటర్ మహాశయులందరూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ చేతి గుర్తుపైన ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను వేడుకోవడం జరిగింది. రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి దక్కిందని వారన్నారు... గత పది ఏళ్లలో టిఆర్ఎస్ పాలలో ఏ ఒక్కరు కూడా ఉద్యోగాలు కల్పించలేదని కాంగ్రెస్ పార్టీ వచ్చిన తర్వాత విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీ అని గుర్తు చేశారు... కాంగ్రెస్ పార్టీతోనే పేద బడుగ వర్గాలకు న్యాయం జరుగుతుందని న్యాయం చేస్తుందని నమ్మకం ప్రజల్లో ఉందని అందుకోసమే తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని వారు అన్నారు రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు అండగా ఉంటారని వారన్నారు.. విద్యావంతుడు చదువుకున్న వ్యక్తి నవీన్ యాదవ్ గెలిపించుకుంటేనే జూబ్లీహిల్స్ అభివృద్ధి జరుగుతుందని వారన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గం వెనుకబాటుకు గురి కావడం జరిగిందని మళ్లీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇక్కడ నవీన్ యాదవ్ గెలిచిన తర్వాత జూబ్లీహిల్స్ నియోజకవర్గం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లడం జరుగుతుంది కాబట్టి అందరూ చేతి గుర్తుపై ఓటు వేసి నవీన్ యాదవ్ భారీ మెజార్టీతో గెలిపించవలసిందిగా అందరినీ చేతులు జోడించి వేడుకుంటున్నామని వారు అన్నారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరం రాకేష్, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కూరగాయల కొమరయ్య, మాజీ ఎంపిటిసి హైమద్ పషా, బీసీ సెల్ నియోజకవర్గం ఇంచార్జ్ అంబాటి చంద్రశేఖర్ యాదవ్, మైనార్టీ పట్టణ అధ్యక్షులు అక్రమ్, అక్కనపెల్లి నరేష్ తదితరులు ఉన్నారు....

డేంజర్ ట్రాన్స్ ఫార్మర్..

-అధికారులు పట్టించుకునేది ఎప్పుడు..

అమరావతి, నవంబర్ 1:దండేపల్లి మండలంలోని మెదరిపేట బస్టాండ్ సమీపంలోని ఎస్ కె సర్దార్ ఇంటి ముందు వేసిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లతో ప్రమాదం పొంచి ఉందని ఇప్పటికీ ఎన్నోసార్లు విద్యుత్ అధికారులకు మొరపెట్టున్నా స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎప్పుడో రెండు దశాబ్దాల క్రితం ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేశారు.

అయితే.. ఏ సమయంలో ఏ ప్రమాదం జరుగుతుందోనని కుటుంబ సభ్యులు భయాందోళన చెందుతున్నారు. అక్కడే సైకిల్ రిపేర్ షాపు పెట్టుకుని జీవనోపాధి పొందుతూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. టాన్స్‌ఫార్మ ర్లను చూస్తూ ఎప్పుడు ఏం జరుగుతుందో అని ప్రతిరోజు బిక్కు బిక్కుమంటు కాలం వెళ్లదీస్తున్నారు. విద్యుత్‌శాఖ అధికారులకు ఎన్ని సార్లు చెప్పినా పట్టించుకోవటంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల స్థంభాల ఇనుప చువ్వలు బయట పడ్డాయి. ఇవి కూలితే పెను ప్రమాదం జరుగుతుందని ఆందోళన చెందుతున్నారు. ప్రమాదాలు జరగక ముందే ట్రాన్స్‌ఫార్మర్లను వేరే చోటుకు మార్చాలన్నారు.

గతంలో దండేపల్లి సబ్ స్టేషన్ లో రాతపూర్వకంగా ఎన్ని వినతిపత్రాలు ఇచ్చినా ఇప్పుడు తీస్తాం.. అప్పుడు తీస్తాం అనడమే తప్పా తీసేది లేదన్నారు. ఇప్పటి వరకు కొంతమంది విద్యుత్ అధికారులకు డబ్బులు కూడా చెల్లించామని అన్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి ఇక్కడి ట్రాన్స్ఫార్మర్ వేరే చోటికి మార్చి మమ్మల్ని రక్షించండి అని మొరపెట్టుకుంటున్నారు.

అక్టోబర్‌లో రికార్డు స్థాయికి యూపీఐ లావాదేవీలు

న్యూఢిల్లీ, నవంబర్ 1: పండుగ సీజన్ కావడంతో అక్టోబర్ నెలలో డిజిటల్ చెల్లింపులు సరికొత్త శిఖరాలకు చేరుకున్నాయి. ముఖ్యంగా యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ లావాదేవీలు మునుపెన్నడూ లేనంతగా పెరిగి ఆల్-టైమ్ రికార్డులను సృష్టించాయి.

నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా విడుదల చేసిన గణాంకాల ప్రకారం.. అక్టోబర్ నెలలో యూపీఐ ద్వారా జరిగిన లావాదేవీలు 20.70 బిలియన్లుగా నమోదైంది. గతేడాది ఇదే నెలతో పోలిస్తే లావాదేవీల సంఖ్యలో 25 శాతం వృద్ధి నమోదైంది. విలువ పరంగా చూస్తే అక్టోబర్‌లో రూ.27.28 లక్షల కోట్ల లావాదేవీలు జరిగాయి. ఇక రోజువారీ లావాదేవీల విలువ సగటున రూ.87,993 కోట్లుగా ఉంది (668 మిలియన్లు). ఇది గతేడాదితో పోలిస్తే 16 శాతం అధికం.

ఇక గతనెల యూపీఐ ద్వారా రూ.24.90 లక్షల కోట్ల లావాదేవీలు నమోదైన విషయం తెలిసిందే. సెప్టెంబర్‌లో రోజువారీ లావాదేవీల విలువ సగటున రూ.82,991 కోట్లుగా (654 మిలియన్లు) ఉంది. 2016లో సాధారణంగా ప్రారంభమైన యూపీఐ చెల్లింపులు ఇప్పుడు తారాస్థాయికి చేరాయి. 2017 జూన్‌లో యూపీఐ లావాదేవీల రోజువారీ సగటు 3.5 లక్షలుగా ఉండగా.. ఈ ఏడాది అవి ఆల్‌టైమ్ రికార్డుకు చేరాయి.

క్రీడలు విద్యార్థులకు చాలా అవసరం

హనుమకొండ, నవంబర్ 1: క్రీడలు విద్యార్థులకు చాలా అవసరమని ప్రతి జాతీయ స్థాయి క్రీడాకారుడు ఈ దశ నుండే ఏదుగుతారని క్రీడలకు ప్రభుత్వం ప్రాముఖ్యతని ఇస్తుందని ఎస్జీఎఫ్ అధ్యక్షుడు, హనుమకొండ ఇంఛార్జి డీఈవో, అడిషనల్ కలెక్టర్ వెంకట్‌రెడ్డి అన్నారు. శనివారం హనుమకొండలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియం (జే ఎన్ఎస్)లో జిమ్నాస్టిక్స్ హాల్లో రాష్ట్ర స్థాయి జిమ్నాస్టిక్స్, జూడో పోటీలు ఎస్జీఎఫ్ సెక్రటరీ వి.ప్రశాంత్‌కుమార్ ఆధ్వర్యంలో ప్రారంభమయ్యాయి.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా హాజరైన వెంకట్‌రెడ్డి పోటీలను ప్రారంభించి క్రీడాకారులనుదేశించి మాట్లాడుతూ.. క్రీడలు సక్సెస్ కావడానికి వ్యాయామ విద్య ఉపాధ్యాయులే కారణమని వారి శ్రమ వలనే క్రీడలు సక్సెస్ అవుతున్నాయని తెలిపారు. విశిష్ట అతిథులు డీవైఎస్వో గుగులోతు అశోక్‌కుమార్ మాట్లాడుతూ.. క్రీడాకారులు జాతీయస్థాయిలో రాణించి తెలంగాణ రాష్ట్రానికి పథకాలు సాధించాలని కోరారు.

కార్యక్రమంలో హనుమకొండ జిల్లా అధ్యక్షుడు ఎస్.పార్థసారథి, టీ.ఎన్. పేట అధ్యక్షుడు ఏ.ప్రభాకర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి డి.కుమార్, కన్వీనర్లు సిహెచ్.పెద్దిరాజు, ఎం.సురేష్‌బాబు, వి.రాణి, ఎస్.శ్రీలత, జూడో అబ్జర్వర్ సత్యనారాయణ, క్రీడా ఆర్గనైజింగ్ సెక్రెటరీ సిహెచ్.వెంకటేశ్వర్లు, ఆర్.సుభాష్, జి.రవీంద్ర ప్రసాద్, నీలం సురేష్, దేవేందర్, కిషన్, సుమలత, లక్ష్మి పాల్గొన్నారు.

Printed, Published and owned by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana. Published at SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana.'Editor: **BAISA DEVADAS.**
RNI No.52865/93. E-mail :netinijam93@gmail.com